పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 166 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 17-9-2026 పేజీలు 12 వేల 5/-

# రేవంత్ కుటుంబసభ్యులకు 308 ఎకరాలు

**వాటి చుట్టే ఆర్ఆర్ఆర్, బుల్లెట్ రైలు అలైన్‌మెంట్లు**

**దీనిపై మా దగ్గర పక్కా ఆధారాలున్నాయ్**

**సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**మూడేళ్లలో రేవంత్ వెనకేసిన ఆస్తుల లెక్క తేల్చాలి**

**ధరణి, భూభారతిపైనా విచారణ జరిపించాలి**

**నా ఆస్తులపైనా విచారణకు సిద్ధమే: హరీశ్‌రావు**

**22ఏ భూములపై శ్వేతపత్రం విడుదలకు డిమాండ్**



**హైదరాబాద్, సెప్టెంబరు 16 మీడియా టుడే**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యుల పేరున ఏకంగా 308 ఎకరాల భూములున్నాయని.. దీనికి సంబంధించి తమవద్ద పక్కా ఆధారాలు న్నాయని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ భూముల సమీపం నుంచే రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్, అలాగే బుల్లెట్ ట్రెయిన్ అలైన్‌మెంట్ వెళ్లేలా ప్లాన్లు రూపొందించ కున్నారని హరీశ్‌రావు అన్నారు.'నిజంగా రేవంత్‌రెడ్డికి నైతికత ఉంటే.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఈ మూడేళ్లలో ఆయన సంపాదించిన ఆస్తులతోపాటు, మా ఆస్తులు.. ధరణి-భూభారతిలో జరిగిన వ్యవహారాల మీద సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?" అని సవాల్ విసిరారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతోమాట్లాడారు. తనపై, తన ఆస్తులపై సీఎం చేసిన అసత్య ఆరోపణలను హరీశ్‌రావు ఈ సందర్భంగా తిప్పికొట్టారు. రేవంత్‌రెడ్డి, ఆయన కూతురు, తమ్ముళ్ల పేరుతో 308 ఎకరాల భూములు ఉన్నాయని చెప్పారు. ఒక్క కొత్రా గ్రామంలోనే 300 ఎకరాలు ఉన్నాయని రైతులు చెబుతుండగా.. అందులో 175 ఎకరాలకు సంబంధించి డాక్యుమెంట్లు తమ దగ్గర ఉన్నాయని ప్రకటించారు. దానికి తోడు కొండారెడ్డిపల్లిలో 77ఎకరాలు, అఫిడవిట్‌లో ప్రకటించిన మరో 54ఎకరాలు.. మొత్తం 308ఎకరాలపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. నాదర్‌గుల్‌లో రూ.10వేల కోట్ల విలువైన భూకుంభకోణాన్ని సాక్ష్యాధారాలతో బయటపెడితే ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం లేదన్నారు. సీఎం సోదరుడికి చెందిన టెస్సరాక్ట్ కంపెనీకి కోట్ల విలువైన భూముల కేటాయింపు, పసుమాములలో మరో సోదరుడి భూమి నాలా కన్వర్షన్‌పై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు.

# కేసీఆర్ కుటుంబానికి లక్ష కోట్ల భూములు!

## ఫాంహౌస్‌లోనే 388 ఎకరాల ప్రభుత్వ భూమి బినామీల పేరుతో కొల్లగొట్టిన ఆ కుటుంబం

**9 జిల్లాల్లో 440 ఎకరాల భూములున్నాయి**

**ఫాంహౌస్ భూములపై విచారణకు ఆదేశిస్తున్నా**

**ఆ భూముల్ని దళితులకిస్తా.. నెలలో పని పూర్తి**

**లేదంటే మంత్రి, అధికారులపై చర్యలు తప్పవు**

**కేటీఆర్ కుటుంబం పేరిట 123.19 ఎకరాలు**

**కవిత కుటుంబం పేరిట 37.26..**

**హరీశ్‌రావు కుటుంబం పేరిట 30.16..**

**సంతోష్ కుటుంబ సభ్యుల పేర 79.20 ఎకరాలు**

**సిరిసిల్లలో 8వేల ఎకరాల భూమి కాజేశారు**

**మైహోమ్ రామేశ్వరరావు కేసీఆర్ బినామీ**


**ఎయిర్‌పోర్టు వద్ద మైహోమ్‌కు**

**విమానాశ్రయానికి ఉన్నన్ని భూములున్నాయి**

**అన్నీ ధరణిని అడ్డు పెట్టుకుని కొట్టేసినవే**

**దోపిడీదారులు నా కళ్లలోకి చూడటానికి కూడా**

**భయపడే పరిస్థితి తీసుకొస్తా: సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబరు 16 మీడియా టుడే**
చరిత్రలో ప్రజల కోసం పోరాటాలు చేసినవారు తమ ఆస్తులను కోల్పోతే.. తెలంగాణ ఉద్యమకారుడిగా చెప్పుకొంటున్న కేసీఆర్ మాత్రం రూ.లక్ష కోట్ల విలువైన భూములను దోచుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం పేరిట 9 జిల్లాల్లో 24 మండలాల్లోని 31 గ్రామాల్లో 440 ఎకరాల భూమి ఉందన్నారు. ఇదంతా ఎక్కడి నుంచి వచ్చిందో కేసీఆర్ చెప్పాల న్నారు. ఇవే కాకుండా బినామీల పేరుతో వందల ఎకరాలు దోచుకున్నారని ఆరోపించారు. ఆయన ఫాంహౌస్‌లోనే 388 ఎకరాల ప్రభుత్వ భూమిఉందన్నారు. కుటుంబ సభ్యుల పేరుతో, బినామీల పేరుతో వందల ఎకరాల భూములను కొల్లగొట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని దోపిడీ చేసి విధ్వంసానికి పాల్పడ్డ కేసీఆర్ ముఠా.. 22ఏ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే కుట్ర చేస్తోందన్నారు. భూదోపిడీకి పాల్పడ్డ వారంతా జైలుకు వెళ్లే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. వీరి దోపిడీని క్షమిస్తే భవిష్యత్తు తరాలు తమను క్షమించవన్నారు. కేసీఆర్ ఫాంహౌస్‌లో కలుపుకొన్న 388 ఎకరాలను దళితులకు పంచుతామని ప్రకటించారు. బుధవారం 22ఏ పై అసెంబ్లీలో వివరణ ఇచ్చిన ముఖ్యమంత్రి.. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబానికి చెందిన భూముల వివరాలను వెల్లడించారు. ఇది ఆరంభం మాత్రమేనని, పార్ట్-1 వివరాలే ఇప్పుడు వెల్లడించానని, బడ్జెట్ సమావేశాల్లో మరిన్ని వివరాలు బయట పెడతానని చెప్పారు. భూ దోపిడీకి పాల్పడి తప్పు చేసినవారు తన కళ్లలోకి చూసేందుకు కూడా భయపడేలా తమ ప్రభుత్వ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**ఇంతలా కక్కుర్తి పడతారా?**
కేసీఆర్, ఆయన భార్య పేరిట 67.13 ఎకరాల భూములు ఉన్నాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇక కేటీఆర్, ఆయన భార్య, పిల్లల పేరిట 123.19 ఎకరాల భూమి ఉందన్నారు. కల్వకుంట్ల కవిత, ఆమె భర్త పేరిట 37.26 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబ సభ్యుల పేరిట 30.16 ఎకరాలు, జోగినపల్లి సంతోష్‌కుమార్, ఆయన కుటుంబ సభ్యుల పేరిట 79.20ఎకరాలు, నవీన్‌కుమార్, కొండల్‌రావు కుటుంబ సభ్యుల పేరుతో 101.14 ఎకరాలు ఉన్నాయని సీఎం వెల్లడించారు. సీలింగ్ చట్టం ప్రకారం.. భార్య, భర్త, అవివాహిత పిల్లలు ఒక యూనిట్ అవుతారని, వారికి కుష్కి పొలం 54 ఎకరాలు, తరి పొలమైతే 27 ఎకరాలు ఉండాలని అన్నారు. కానీ, కేసీఆర్ వద్ద ఉన్న 67 ఎకరాలూ తరి పొలమేనన్నారు. కేటీఆర్ కుటుంబం పేరుతో ఉన్న 123.19 ఎకరాలు కూడా తరి పొలమేనని తెలిపారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు ఉండదు

**డీలిమిటేషన్‌కు మద్దతు: కేటీఆర్**

**హరియాణాలోని జిందాల్ గ్లోబల్ వర్సిటీలో ప్రసంగం**



**న్యూఢిల్లీ/హైదరాబాద్, సెప్టెంబరు16 మీడియా టుడే**
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24% ప్రాతినిధ్యం ఉందని, మొత్తం లోక్‌సభ స్థానాలను దామాషా ప్రకారం పెంచితే.. డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వడంలో తమకు ఎలాంటి అభ్యంతరం ఉండదని పేర్కొన్నారు. హరియాణాలోని సోనిపట్‌లో ఉన్న జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలో బుధవారం "ఇన్నోవేషన్ ఇన్ గవర్నెన్స్: ది స్టోరీ ఆఫ్ ఏ స్టార్టప్ స్టేట్" అనే అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ప్రతీ పెద్ద సాంకేతిక పరివర్తన సమయంలో ఆందోళనలు వ్యక్తమయ్యాయన్నారు. ప్రస్తుతం ఏఐ విషయంలోనూ అదే జరుగుతోందని, దాన్ని స్వీకరించి ముందుకు సాగాల్సిందేనని అభిప్రాయపడ్డారు. మౌలిక వసతులు కల్పించడం, విశ్వసనీయమైన సేవలందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రస్తావిస్తూ.. తెలంగాణలోని కరువు ప్రభావిత ప్రాంతాలకు గోదావరి జలాలను ఎలా తరలించాలనే సవాల్‌కు ఇంజనీరింగ్ పరిష్కారమే ఈ ప్రాజెక్టు అని అభివర్ణించారు.

# భారత్‌పై 100 శాతం సుంకాల కత్తి!

## రష్యా నుంచి చమురు కొంటున్న దేశాలపై టారిఫ్ విధించేందుకు సిద్ధమవుతున్న ట్రంప్



**న్యూఢిల్లీ: మీడియా టుడే**
భారత్‌పై అమెరికా సుంకాల కత్తి వేలాడుతోంది. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు భారత్‌తోపాటు పలు దేశాల వస్తువుల దిగుమతులపై 100 శాతం వరకు సుంకాల భారం మోపేందుకు సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన బిల్లుపై అమెరికా ప్రతినిధుల సభలో బుధవారం ఓటింగ్ జరగనుంది. ఈ బిల్లు ఆమోదం పొందితే భారత్ నుంచి దిగుమతయ్యే వస్తువులపై 100 శాతం వరకు సుంకాల భారం మోపే అధికారం అమెరికా అధ్యక్షుడికి లభిస్తుంది. అదే జరిగితే భారత-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అటకెక్కినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే?: రష్యా నుంచి భారత్ పెద్ద మొత్తంలో చమురు దిగుమతి చేసుకుంటోంది. గత ఆర్థిక సంవత్సరం దాదాపు 30.3 శాతం ముడిచమురు రష్యా నుంచే దిగుమతైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో ఈ దిగుమతులు మరింత పెరిగాయి. ఈ ఏడాది జూలై నాటికి మొత్తం చమురు దిగుమతుల్లో రష్యా వాటా 51 శాతానికి చేరింది. ఈ దిగుమతుల కోసం భారత్ చెల్లిస్తున్న డబ్బులతో రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగిస్తోందని అమెరికా భావిస్తోంది. దీనికి చెక్ పెట్టాలంటే రష్యా నుంచి చమురు, ఇతర ఇంధనాలు దిగుమతి చేసుకునే అన్ని దేశాలపై ఆంక్షల కొరడా ఝుళిపించాలని కొంత మంది అమెరికా సెనేటర్లు నిర్ణయించారు. అందులో భాగంగానే అక్కడి ప్రతినిధుల సభలో ఈ బిల్లు ప్రవేశ పెట్టారు.

**బెదిరింపు చర్య:**
నిజానికి భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) దాదాపుగా ఖరారైంది. కాకపోతే మన వస్తువులపై సుంకాల భారం ఇంకా కొద్దిగా తగ్గించాలని భారత్ కోరుతోంది. దీంతో భారత్‌పై ఒత్తిడి పెంచేందుకే అమెరికా ఇలా రష్యా చమురు దిగుమతుల పేరుతో నాటకాలు ఆడుతోందని ప్రముఖ మేధో సంస్థ గ్లోబల్ ట్రేడ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) అనే సంస్థ హెచ్చరించింది. భారత్ కంటే రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు దిగుమతి చేసుకుంటున్న చైనాను వదిలిపెట్టి, భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడమే ఇందుకు ఉదాహరణ అని జీటీఆర్ఐ వ్యవస్థాపకులు శ్రీవాస్తవ అన్నారు.

# నిమజ్జనంలో విషాదం..

**ఆరుగురు విద్యార్థులు మృతి**


**మట్టి కోసం తీసిన గుంతలే మృత్యుకూపాలు**

**లోతు తెలియక చెరువులోకి దిగిన విద్యార్థులు**

**ఈత రాక విగ్రహంతో సహా నీటిలో మునక**

**పటాన్‌చెరు మండలం పెద్దకంజర్లలో ఘటన**





**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 16.**
పటాన్‌చెరు: వినాయక నిమజ్జన వేడుకల్లో తీవ్ర విషాదం చోటుచేసు కుంది. భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు వెళ్లిన ఆరుగురు విద్యార్థులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలోని నేరేడుచెరువులో బుధవారం ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. చెరువులో మట్టి కోసం గతంలో తీసిన లోతైన గుంతలు ఉన్న విషయాన్ని గమనించకుండా విద్యార్థులు నీటిలోకి దిగడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈత రాకపోవడంతో లోతైన నీటిలో చిక్కుకున్న విద్యార్థులు విగ్రహంతో సహా నీటిలో మునిగిపోయారు. ఈ ఘటనతో పెద్దకంజర్ల గ్రామంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. పెద్దకంజర్ల గ్రామంలోని నేరేడుచెరువులో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు విద్యార్థులు వెళ్లారు. ఉత్సాహంగా విగ్రహాన్ని చెరువు వద్దకు తీసుకెళ్లిన వారు నిమజ్జనం చేసేందుకు నీటిలోకి దిగారు. చెరువు నీటిలో మట్టి కోసం తీసిన గుంతలు ఉన్న విషయం వారికి తెలియకపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఒకరు లోతైన నీటిలోకి వెళ్లడంతో అతడిని కాపాడే ప్రయత్నంలో మరికొందరు కూడా నీటిలోకి వెళ్లినట్లు సమాచారం. అయితే వారిలో పలువురికి ఈత రాకపోవడంతో పరిస్థితి అదుపుతప్పింది. విగ్రహంతో పాటు విద్యార్థులు నీటిలో మునిగిపోవడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. వారిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ అప్పటికే తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చెరువులో మట్టి కోసం తవ్విన ప్రాంతాల్లో లోతు ఒక్కసారిగా పెరిగిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. సాధారణంగా ఒడ్డుకు సమీపంలో నీటి లోతు తక్కువగా ఉంటుందని భావించిన విద్యార్థులు మరింత లోపలికి వెళ్లడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. నిమజ్జన సమయంలో చెరువులోకి దిగే వారి భద్రతకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరంపై ఈ ఘటన మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. ముఖ్యంగా లోతైన గుంతలు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడికి ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ప్రమాదం చోటుచేసుకోవడం విషాదానికి కారణమైంది. ఈ ఘటనలో మృతి చెందిన వారిని నర్సింహ రాజు, సుమంత్, గణేష్, ఉదయ్ కిరణ్, శ్యామ్ కుమార్, సిద్దార్థ్‌గా గుర్తించినట్లు సమాచారం. మృతులంతా శిరీష చారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన విద్యార్థులుగా తెలుస్తోంది. సుమంత్, గణేష్ డిప్లొమా ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఉదయ్ కిరణ్ డిప్లొమా తృతీయ సంవత్సరం, శ్యామ్ కుమార్ డిప్లొమా ప్రథమ సంవత్సరం చదువుతు న్నట్లు సమాచారం. సిద్దార్థ్ పదో తరగతి విద్యార్థిగా గుర్తించారు. చిన్న వయసులోనే విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాదం విషయం తెలియగానే విద్యార్థులను పటాన్‌చెరులోని ప్రాచిన్ ఆస్పత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి ఆరుగురు విద్యార్థులు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో ఆస్పత్రి ప్రాంగణంలో విషాద వాతావరణం నెలకొంది. తమ తోటి విద్యార్థులు ఇక లేరన్న విషయం తెలుసుకున్న సహచరులు కన్నీరుమున్నీరయ్యారు. విద్యార్థుల కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకోవడంతో అక్కడ పరిస్థితి హృదయ విదారకంగా మారింది. ఆస్పత్రికి స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డివిషాద ఘటన విషయం తెలుసుకున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రాచిన్ ఆస్పత్రికి చేరుకున్నారు. అక్కడ ఉన్న విద్యార్థుల తోటి విద్యార్థులను అడిగి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకు న్నారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాద సమాచారం అందుకున్న సైబరాబాద్ డీసీపీ శ్రీనివాస్ ప్రాచిన్ ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పోలీసు అధికారులు, సిబ్బందితో ఘటనకు సంబంధి ంచిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ఏరియా ఆస్పత్రికి తరలించే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. ఘటనకు సంబంధించి పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే నేపథ్యంలో చెరువులు, కుంటలు, నీటి వనరుల వద్ద భద్రతా చర్యలు అత్యంత కీలకం. లోతైన ప్రాంతాలను గుర్తించడం, ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయడం, నిమజ్జనానికి ప్రత్యేక ప్రదేశాలను ఏర్పాటు చేయడం, ఈతగాళ్లు--రక్షణ సిబ్బందిని అందుబాటులో ఉంచడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పెద్దకంజర్ల ఘటనలో చెరువులో మట్టి కోసం తీసిన గుంతలే ప్రమాదానికి కారణమయ్యాయన్న సమాచారం నేపథ్యంలో అధికారులు ఆ ప్రాంత పరిస్థితులను పరిశీలిస్తున్నారు. నిమజ్జన ప్రదేశాల్లో ఇలాంటి లోతైన గుంతలు, ప్రమాదకర ప్రాంతాలు ఉంటే ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.



**ఆరుగురు విద్యార్థుల మృతితో విషాదం,**
వినాయక నిమజ్జనం సందర్భంగా ఆనందోత్సాహాలతో ప్రారంభమైన కార్యక్రమం ఆరు కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిల్చింది. చదువుకుంటూ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న విద్యార్థులు ఒకేసారి ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. పెద్దకంజర్లలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# మా ఇంటి స్థలాన్ని ఆక్రమించారు

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదు- మాకు న్యాయం చేయాలి.**



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 16**

కోరుట్ల పట్టణానికి చెందిన వనతడుపుల లింగమూర్తి. ఉద్యోగరీత్యా ఇతర ప్రదేశాలలో ఉండటం వలన అదే అదునుగా భావించి తన తమ్ముడైన వెంకట్రాజశీ దాదాపు మూడు సంవత్సరాల క్రితం ఇంటికి అడ్డంగా గోడ నిర్మించి ఇంట్లోకి వెళ్లడానికి దారి లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.. అంతేకాకుండా వారి యొక్క ఇంటిలో ఉన్న సెప్టిక్ ట్యాంక్ కుల కొట్టాడు.., సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు.. ఈ విషయంపై న్యాయం చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో2 సార్లు ఫిర్యాదు చేయగా అందుకు ఆగ్రహించిన మున్సిపాల్ సిబ్బంది వారి నివాసముంటున్న ఇంటి యొక్క ప్రహరీ గోడను మరియు గేట్లు కూలగొట్టారు.. జరిగిన విషయం పై మళ్లీ ప్రజావాణిలో దాదాపుగా మూడుసార్లు ఫిర్యాదు చేయడం జరిగింది.. ఇప్పటివరకు ఐదు సార్లు ఫిర్యాదు చేసిన ఇలాంటి ప్రయోజనం లేదు.. ఇవాళ జరిగిన మండల ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓకు ఫిర్యాదు చేశారు.. ఆర్డిఓ కమిషనర్ కు సమస్య పరిష్కరించాలని సూచించగా కమిషనర్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ను సంప్రదించాలని సూచించారు.. అంతేకాకుండా ఇంకెన్నిసార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తారో చేసుకోండి అంటూ కమిషనర్ బెదిరిస్తున్నారు.. ఇంకా ఈ కేసు డిస్పోజని రాశారు.. జరిగిన విషయంలో మాకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు..

# రెండేళ్ల పీసీసీ ప్రయాణం సంతృప్తికరం

**గాంధీ భవన్‌ను ప్రజలకు మరింత చేరువ చేయగలిగాం: పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 16 న్యూస్**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడిగా తన రెండేళ్ల ప్రయాణం ఎంతో సంతృప్తికరంగా సాగిందని పీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతో పాటు గాంధీ భవన్‌ను ప్రజలకు మరింత చేరువ చేయగలిగామని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీని సంస్థా గతంగా మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేశామని చెప్పారు. కార్యకర్తలకు అండగా నిలిచి వారిలో ఆత్మవి శ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడంలో జయవం తమయ్యామని ఎర్కొన్నారు. గత రెండేళ్ల కాలం సజావుగా సాగడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్న సమన్వయం ఎంతో దోహదపడిందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ నుంచి తనకు సంపూర్ణ సహకారం లభించిందని చెప్పారు. గాంధీ భవన్‌ను కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మార్చామని ఆయన అన్నారు. మంత్రులను గాంధీ భవన్‌కు ఆహ్వానించి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని వివరించారు. గాంధీ భవన్ వేదికగా ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించడం పీసీసీ అధ్యక్షుడిగా తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.


**పార్టీ మరింత బలోపేతం కావాలి: వీర్లపల్లి శంకర్**



ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు గాంధీ భవన్‌ను ప్రజలకు మరింత చేరువ చేసిన బొమ్మా మహేష్ కుమార్ గౌడ్‌కు అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత పటిష్టంగా ముందుకు సాగుతోందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లి విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# ప్రశాంతి హిల్స్‌లో ఘనంగా గణనాథుడి దర్శనం

**సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం - పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్,KLR**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 16 న్యూస్**

ప్రశాంతి హిల్స్, డివిజన్--58: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రశాంతి హిల్స్ ఫేజ్--3లో ఏర్పాటు చేసిన గణనాథుడిని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే లికిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=)లితో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రశాంతి హిల్స్ ఫేజ్--3 అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్దకు స్పీకర్ గడ్డం ప్రసాద్, ఖూ=, సామిడి గోపాల్ రెడ్డి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తి భావాన్ని, ఐక్యతను పెంపొం దించడంతో పాటు కాలనీవాసుల మధ్య సోదర భావాన్ని మరింత బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు. ప్రశాంతి హిల్స్‌లో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులు, యువత, కాలనీ వాసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి హిల్స్ ఫేజ్--3 కాలనీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నగేష్, వీరేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డితో పాటు అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణనాథుడి దర్శనం సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఉత్సవాల సందర్భంగా కాలనీ నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లను పలువురు ప్రశంసించారు. సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రశాంతి హిల్స్ డివిజన్--58లో భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# బాలాపూర్ మహా గణనాథుడిని
# దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, KLR

**పూరి జగన్నాథ్ ఆలయ ఆకృతిలో ఏర్పాటు చేసిన మండపం ఆకట్టుకుంది**

**తెలంగాణ సమాజం, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు**

**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 16 న్యూస్**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బాలాపూర్‌లో ప్రతిష్ఠించిన మహా గణనాథుడిని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి గణనాథుడి సన్నిధికి చేరుకున్న వారు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని గణనాథుడిని ప్రార్థించారు. ముఖ్యంగా రైతాంగానికి సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, అన్నదాతల కుటుంబాల్లో సంతోషం వెల్లివిరియాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలకు మరింత మెరుగైన పాలన, సంక్షేమం అందాలని స్పీకర్ గడ్డం ప్రసాద్, ఖూ=లు వినాయకుడిని వేడుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా పేదలు మరియు బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో అందాలని వారు ఆకాంక్షించారు. ఆకట్టుకున్న పూరి జగన్నాథ్ ఆలయ మండపంబాలాపూర్‌లో ఏర్పాటు చేసిన మహా గణనాథుడి మండపం ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూరి జగన్నాథ్ ఆలయ ఆకృతిని ప్రతిబింబించేలా రూపొందించిన మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. మండపం వద్ద భక్తుల సందడి నెలకొనగా, గణనాథుడి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. పలు డివిజన్లలో వినాయక మండపాల సందర్శనబాలాపూర్ మహా గణనాథుడిని దర్శించుకోవడానికి ముందు స్పీకర్ గడ్డం ప్రసాద్, ఖూ=లు జిల్లెలగూడ, మీర్‌పేట్, ప్రశాంతి హిల్స్, అల్మాస్‌గూడ తదితర డివిజన్లలో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను సందర్శించారు. ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. వినాయక చవితి ఉత్సవాలు



ప్రజలందరిలో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందించాలని నాయకులు ఆకాంక్షించారు .మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని వారు కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని, ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ : సిపిఐ మండల శాఖ



**మీడియా టుడే వలిగొండ**
**సెప్టెంబర్ : 16**

సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా వలిగొండ మండల అరూర్ గ్రామంలో జక్కిడి రంగారెడ్డి స్మారక స్థూపాల వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దున్నేవాడికే భూమి నినాదంతో, లక్షల ఎకరాల భూ పంపిణీ చేశామని, నేడు ఆపోరటస్ఫూర్తితో అన్యాక్రాంతమయితున్న ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేస్తు భూ పోరాటాలు కొనసాగిస్తున్నామని అన్నారు. పేదల కోసం మరిన్ని భూ పోరాటాలు కొనసాగిస్తామని వారు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరిస్తుందని విమర్శించారు. రజాకార్లు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన అసలైన చారిత్రాత్మక పోరాటమని కొనియాడారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నేతృత్వంలో ప్రజలు సాహసోపేతమైన పోరాటం చేశారని, ఆనాటి పోరాట స్ఫూర్తిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాటి సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగున్నర వేల కమ్యూనిస్టు అమరుల త్యాగాలతో ఎర్ర బారిన నేల తెలంగాణ అని అన్నారు. నిజాం నిరంకుశ పాలనను కూలదోసింది కమ్యునిస్టులేనని, పటేల్ సైన్యం కాదని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయ్యిందని, పటేల్ సైనిక చర్య వల్ల కాదని అన్నారు. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి, 3వేల గ్రామాలను విముక్తి చేసింది కమ్యూనిస్టులేనని చెప్పారు. ఆనాడు పటేల్ చీకటి ఒప్పంద ఫలితమే నిజాం రాజుకు గవర్నర్ పదవి దక్కిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట అమర వీరులను స్మరించుకుందామని, వారి ఆశయ సాధనకు ప్రతిజ్ఞ చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని, అమరుల జీవిత చరిత్రలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలుగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ శ్రేణులు, కార్మికులు, రైతులు, ప్రజా సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని, సాయుధ పోరాట వీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, మండల కార్యవర్గ సభ్యులు పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సుద్దాల సాయికుమార్, బుర్ర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి కృష్ణనది వద్ద నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు అవసరం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( సెప్టెంబర్ 16)**

గద్వాల జిల్లాలో వినాయక విగ్రహాల నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాల మున్సిపల్ పరిధిలోని నది అగ్రహారం పుష్కర ఘాట్ల వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను ఎస్పీ శ్రీనివాసరావు కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రారంభమైన మూడవ రోజు నుంచే కొన్ని విగ్రహాలను నిమజ్జనానికి తీసుకొస్తుంటారని, ఏర్పాట్లన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. నదిలో నీళ్లు తక్కువగా ఉండడంతో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు అక్కడిదాకా వెళ్లేందుకు తాత్కాలికంగా వేస్తున్న మట్టి రోడ్డు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అవసరమైన చోట్ల భారీకేడ్ల ఏర్పాట్లు చేయాలని సూచించారు. మత్స్యకారుల సేవలను సద్వినియోగం చేసుకునేలా షిఫ్టుల ప్రకారం డ్యూటీలు వేయాలన్నారు. ప్రథమ చికిత్స,108, అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. లైటింగ్ కు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యుత్ ప్రమాదాలకు తావు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలనీ ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఏఈఈ సతీష్, ఇతర అధికారులు, తదితరులున్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ**

**జాయింట్ సెక్రెటరీ గుండు అనంతరాములు**



**నడిగూడెం, సెప్టెంబర్ 16(మీడియా టుడే)-:**

ఈనెల 19వ తారీఖున భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ లోని సిసి రెడ్డి కాన్వెంట్ పాఠశాలలో నిర్వహించే జాబ్ మేళా ను యువకులు, విద్యావంతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో రోజు రోజుకు నిరుద్యోగం పెరిగిపోతుంది అని సుమారు 300 పైగా ప్రైవేటు కంపెనీలు ఉద్యోగ మేళాలో భాగస్వాములు అవుతున్నాయని ఇటువంటి సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగులు,విద్యావంతులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ నెల19వ తారీఖున ఉదయం 8 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ముందుగా ఓఓఓ.ఎశీఝఎ ఎవసఝయిశీఎ ఎవశ్రీఝ.ఓశీఎ వెబ్ సైట్ లో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. నిరుద్యోగులు, విద్యావంతులు, ఉద్యోగ ఆసక్తులు వారి ప్రతిభకు తగిన ఉద్యోగాన్ని జాబ్ మేళాలో పొందే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

మీడియా టుడే

గురువారం, సెప్టెంబర్ 17, 2026

# నేను బిల్డింగ్‌లు కూల్చకుండా బైపాస్ రోడ్ వేద్దామంటే లోకల్ ఎమ్మెల్యే అన్ని బిల్డింగ్‌లు కూల్చాలంటున్నాడు

80 అడుగుల రోడ్డు కోసం 180 భవనాల కూల్చివేత అవసరమ.

వారికి కోట్లలో నష్టపరిహారం చెల్లించడం సాధ్యమా.

రూ.18 కోట్లు తెచ్చింది నేను.. కంప్లైంట్ లు చేస్తూ పనులు ఆపించేది లోకల్ ఎమ్మెల్యే

కూల్చివేతలు లేకుండా బైపాస్ రోడ్డు అభివృద్ధి చేస్తాం

బిల్డింగ్ యజమానులకు, ఫుట్ పాత్ వ్యాపారులకు నష్టం జరగకుండా, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా రోడ్ నిర్మాణం జరుగుతుంది

హెచ్ఎంఢీఏ, మున్సిపల్ అధికారులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి బై పాస్ రోడ్ లో కాలినడకన పర్యటించిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 16.**

సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మంగళవారం సాయంత్రం పర్యటించారు. బసవేశ్వర విగ్రహం నుంచి ఎల్ఐసీ కార్యాలయం వరకు హెచ్ఎండీఏ, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి కాలినడకన రోడ్డును పరిశీలించారు.బైపాస్ రోడ్డుపై ప్రస్తుతం ఉన్న రహదారి విస్తీర్ణాన్ని మూలమూలన అధికారులతో కొలతలు తీయించారు. రోడ్డు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, సంగారెడ్డి బైపాస్ రోడ్డు అభివృద్ధి కోసం తాను రూ.18 కోట్ల నిధులు మంజూరు చేయించానని తెలిపారు. ప్రజలకు, వ్యాపారులకు ఎలాంటి నష్టం కలగకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నదే తన ఉద్దేశమన్నారు.ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే 80 అడుగుల రోడ్డు కోసం నిర్మాణాలను కూల్చివేయాలని చెబుతున్నారు. 80 అడుగుల రోడ్డు వేయాలంటే సుమారు 180 భవనాలు తొలగించాల్సి వస్తుంది. వారికి కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఆచరణలో సాధ్యమవుతుందా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.ఎలాంటి కూల్చివేతలు లేకుండా 50 అడుగుల రోడ్డును అభివృద్ధి చేయవచ్చని, దీనివల్ల ప్రజల ఇళ్లు, దుకాణాలు, మెట్లు తొలగించాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ప్రజలకు నష్టం కలిగించే నిర్ణయాల కంటే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం అధికారులు పనిచేయాలని సూచించారు.నేను రూ.18 కోట్ల నిధులు తీసుకొచ్చి రోడ్డు పనులు చేస్తుంటే , స్థానిక ఎమ్మెల్యే మాత్రం ఇంట్లో కూర్చొని అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. హెచ్ఎండీఏ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో పనులు నిలిచిపోయాయన్నారు. విజిలెన్స్‌కు కూడా ఫిర్యాదులు చేస్తున్నారు. దీని వల్ల పనిచేయాల్సిన అధికారులు ఇబ్బందులు పడుతున్నారు, అని ఆయన అన్నారు.బైపాస్ రోడ్డు అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యేకు నిజంగా 80 అడుగుల రోడ్డు అవసరమని భావిస్తే, ప్రజల మధ్యకు రావాలని, బైపాస్ రోడ్ లో ప్రజల వద్దకు వచ్చి కూల్చివేతలపై స్పష్టంగా మాట్లాడాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఆస్తి నష్టం కలిగించడం కాకుండా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రహదారి విస్తరణ చేపట్టడం తన ఉద్దేశ్యం అన్నారు.

# జోనల్ స్థాయి పోటీలకు డీఏవీ విద్యార్థుల ఎంపిక




**కొమురం భీ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి//కాగజ్‌నగర్, ( మీడియా టుడే):**

సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని డీఏవీ లక్ష్మీపతి సింఘానియా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎస్‌జీఎఫ్ఐ జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ అంబదాస్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు బాలకృష్ణ తెలిపారు. ఈ నెల 9న ఆసిఫాబాద్ గిరిజన క్రీడా పాఠశాలలో నిర్వహించిన అండర్--14, అండర్--17 బాలబాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో డీఏవీ విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్--14 బాలికల విభాగంలో వర్షిత సహారే, ఆరాధ్య, నమ్రత, శ్రీష్మ, అండర్--17 బాలికల విభాగంలో సింధూర, అండర్--14 బాలుర విభాగంలో సున్నాల సౌన్నాయిల సహర్ష్ రోహన్ సరోజ్, పీయూష్, జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# క్రిప్టో కరెన్సీలో పెట్టు బడి పెట్టించి మోసానికీ పాల్పడ్డ వ్యక్తి కిడ్నాప్

**కిడ్నాప్ చేసిన ఏడుగురిని అరెస్ట్**

**కోర్టుకు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించిన పోలీసులు**




**జగిత్యాల మీడియా టుడే-సెప్టెంబర్ 16**

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ సుదర్శన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో కిడ్నాప్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామానికి చెందిన మానాల మారుతి గత కొన్ని రోజులుగా కనిపించకుండా పోవడంతో, ఆయన భార్య ఫిబ్రవరి 19న జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ నెల 15న మారుతి పోలీసులను సంప్రదించి, బెజ్జంకి అనిల్ రావు మరికొందరి సహకారంతో తనను కిడ్నాప్ చేసి . తనను గుర్తుతెలియని ప్రాంతానికి తీసుకెళ్లి విచక్షణా రహితంగా దాడి చేశారని, డబ్బులు ఇవ్వాలని బెదిరించడంతో అప్పటికప్పుడు ఫోన్పే ద్వారా కొంత డబ్బు చెల్లించడం జరిగింది.. ఆ తర్వాతతాను నివసిస్తున్న ఇంటిని కూడా వారు సూచించిన వ్యక్తుల పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని లేకపోతే చంపుతామని బెదిరించారని పోలీసులకు వెల్లడించాడు. బాధితుడు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా జగిత్యాల పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి ప్రధాన నిందితుడు బెజ్జంకి అనిల్ రావుతో పాటు కిడ్నాప్‌కు సహకరించిన మరో ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన వారిలో బెజ్జంకి అనిల్ రావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాగా, ఒక వ్యాపారి కూడా ఉన్నారు..నిందితుల వద్ద నుంచి మూడు కార్లను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

# “ ముదిరాజ్ ఆత్మగౌరవ సింహగర్జన “

**జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చొక్కాల రామ్ పిలుపు.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 16**

, ఈ నెల 28 న , సిరిసిల్లలో ముదిరాజ్ ల ఆత్మగౌరవ సింహగర్జన మహా ధర్నా ను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు చొక్కాల రామ్ పిలుపునిచ్చారు ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చొక్కాల రాము. బుధవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ముదిరాజు సంఘ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ ముదిరాజుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఈ నెల 28న సిరిసిల్లలో నిర్వహించనున్న ఆత్మగౌరవ సింహగర్జన మహాధర్నాను ముదిరాజ్ లు విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ముదిరాజులను ప్రస్తుత బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని, కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో ముదిరాజుల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ముదిరాజుల బతుకులు చిరకాల సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదన్నారు. తమ సమస్యలపై ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురావడానికే సిరిసిల్లలో మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమానికి ప్రతిపక్ష పార్టీల మద్దతు కూడా కోరుతున్నట్లు వెల్లడించారు. ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వేములవాడలో 5 ఎకరాల స్థలం కేటాయించి ముదిరాజ్ సత్రం ఏర్పాటు చేయాలని, 50 ఏళ్లు నిండిన ముదిరాజులకు పింఛన్ అందించాలని




డిమాండ్ చేశారు. ముదిరాజుల చిరకాల వాంఛలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం, డైరెక్టర్ కూనవేణి పరశురాములు, బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరశ హనుమాండ్లు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు వంకాయల కార్తిక్, ప్రతాప్, తిరుపతి, దేవరాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను**

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 16**

వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని ప్రేమ్ నగర్, బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె పలు శాఖల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జనానికి కావలసిన నీటి సౌకర్యం, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్ని మాపక శాఖ అధికారులు సేవలు అందించాలని, పారిశుధ్య పనులు చేయించాలని, క్రేన్లు అందుబాటులో పెట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రాచారి, నీటి పారుదల శాఖ అధికారి



దయాకర్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య , తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాలు అణచివేతలతో కార్మిక వర్గ ఉద్యమాలను అడ్డుకోలేరు. CITU




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( సెప్టెంబర్ 16)**

రాష్ట్రం లో నిర్బంధాలు అణచివేతలతో కార్మిక వర్గ పోరాటాలను అడ్డుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని జ×ఖ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ రావు అన్నారు .రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ లో నిర్వహించిన సామూహిక నిరసన దీక్షలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో కార్మిక వర్గ పోరాటాల సందర్భంగా కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని వివిధ రంగాలు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చాయని తెలిపారు.కానీ ప్రభుత్వం ఆశా కార్యకర్తలను అంగన్వాడీ టీచర్స్ ను రాత్రి వేళల్లో మగ పోలీసులు ఇండ్ల లోకి చొరబడి భయభ్రాంతులకు గురి చేశారని విమర్శించారు అంతేగాక బస్సులలో రైళ్లలో వెళుతున్న మహిళలను బలవంతంగా కిందకు దింపి నిరంకుశంగా వ్యవహరించారని విమర్శించారు.జ×ఖ నాయకుల ఇళ్లలోకి అక్రమంగా ప్రవేశించి రాత్రి వరకు పోలీస్ స్టేషన్ లలో నిర్బంధించారని విమర్శించారు.కార్మిక వర్గ న్యాయమైన సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతని, ప్రభుత్వం బాధ్యతలను విస్మరించి కార్మిక వర్గ పోరాటాలను అణచివేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. హామీలు అమలు చేయలేనప్పుడు సమస్యలను పరిష్కారం చేతగానపుడు కార్మికులకు మాట ఇచ్చి ఎందుకు మోసం చేశారని ప్రశ్నించారు.ఢిల్లీ నడిబొడ్డున పార్లమెంటు కు సమీపంలోనే కార్మిక, ప్రజా పోరాటాలు ఆందోళనలు చేస్తుంటే రాష్ట్ర రాజధాని లో అడుగు పెట్టాలంటే ఇన్ని నిర్బంధాలు ఆటంకాలు ఎందుకని ప్రశ్నించారు కొంతమంది పోలీసులు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వచ్చిన ఆశా అంగన్వాడీ మహిళలపై తీవ్ర పదజాలంతో దూషించారని నాడు కార్మిక వర్గ పోరాటాలను అణచి ప్రజాస్వామిక హక్కులను కాలరాసిన కేసిఆర్ కు పట్టిన గతే నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు కార్మిక వర్గ హక్కులపై అప్రజాస్వామిక చర్యలు ఆపకపోతే తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జ×ఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహా వీవీ నరసింహా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఘట్టన్న, పట్టణ అధ్యక్షుడు పరమేశ్, ఖూా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు యం. శ్రీనివాస్ హమాలీ సంఘం నాయకుడు లక్ష్మన్న, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ సీతమ్మ నాయకులు పద్మ కాంతమ్మ,నాగ ప్రమీల నర్సింగమ్మ,చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన మహోన్నత పోరాటం

**చరిత్రను వక్రీకరిస్తే చూస్తూ సహించేది లేదు : సిపిఎం**

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 16**

కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన వీరోచిత సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తే సహించేది లేదని బిజెపి మత ఉన్మాద విధానాలను మానుకోవాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు. బుధవారం రోజు సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా పహిల్వాన్ పురం, రెడ్ల రేపాక, మొగిలిపాక గ్రామాల్లో నాటి పోరాట అమరుల స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలలో వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రాంతంలో భూమి,భుక్తి,విముక్తి కోసం, దొరల దోపిడీ దారుల నుండి స్వేచ్ఛ, సమానత్వం కోసం జరిగిన మహోన్నత పోరాటమన్నారు. చరితతో ఎలాంటి సంబంధం లేని బిజెపి నాటి చరిత్రను వక్రీకరిస్తుందని చరితను వక్రీకరిస్తే సహించేది లేదన్నారు. ఈ పోరాటంలో కులం,మతం సంబంధం లేకుండా నైజాం రజాకార్లకు తాబేదార్లుగా ఉన్న భూస్వాములు,పటేల్ పట్వారీల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పేదలపై వేసిన నిర్బందపు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మహా ఉద్యమం జరిగిందన్నారు దీనిలో వివిధ వృత్తులకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని గుర్తుచేశారు. ఈ పోరాటంలో 4వేల మంది అమరులయ్యారని 10 లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు స్వాధీనం చేసుకుని పేదలకు పంచారని అన్నారు. విసునూరు రామచంద్రారెడ్డి,జన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి, విఠల్ రావు లాంటి భూస్వాములు హిందువులే కదా?





వీరు నైజాం ఏజెంట్లు కదా? అని ప్రశ్నించారు. బిజెపి మతోన్మాదంను రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలని చూసే కుట్రలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ ప్రాంతంలో పులిగిల్ల, సుంకిశాల, మొగిలిపాక, పహిల్వాన్ పురం, రెడ్ల రేపాక లాంటి అనేక గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఈ ఉద్యమంలో పాల్గొన్నారని వారి యొక్క స్ఫూర్తి చైతన్యాన్ని ముందుకు తీసుకుపోయేందుకు ప్రజలంతా కమ్యూనిస్టులు చేస్తున్న ప్రజా పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాడు కమ్యూనిస్టులు చేసిన పోరాటాల ద్వారా నేటికీ పాలకులు భూమి పంపకమనే మాటను వీడడం లేదని వారి యొక్క పోరాట స్ఫూర్తి నేటికి కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,కల్మూరి రాంచందర్, మొగిలిపాక గోపాల్, కొండె క్రిష్టయ్య, కవిడే సురేష్, బూడిద మనమ్మ, నాయకులు గర్దాసు నరసింహ, కొండూరు సత్తయ్య,శీలం ఇందిర, వేముల నాగరాజు, కొమ్ము స్వామి, దేశపాక రవి, ఏటెల్లి నరసింహ, గుండెపురి నరసింహ, జక్క రాఘవరెడ్డి, రేపాక ముత్యాలు, చీర్క లక్ష్మమ్మ, బందారపు ధనంజయ, మైసొల్ల నరేందర్, సంగి శ్రీనివాస్, వట్టిపల్లి చంద్రయ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున ఆలయ ప్రాంగణంలో నిఘా నేత్రాలు!

**మందుబాబులు, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా- 25 సీసీ కెమెరాలు ఏర్పాటు**



**బీరంగూడ, సెప్టెంబర్ 16 (మీడియా టుడే):** బీరంగూడ గుట్టపై కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ పరిసరాల్లో ఇక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడనుంది. భక్తుల భద్రతకు పెద్దపీట వేస్తూ ఆలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, నాలుగు ప్రధాన ప్రవేశ మార్గాల్లో 25 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీసులు నిర్ణయించారు. ఈ మేరకు సీఐ ప్రవీణ్‌రెడ్డి, ఎస్ఐ విజయ్‌కుమార్ ఆలయాన్ని సందర్శించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆలయ ఈవో దేవనాదం, చైర్మన్ సుధాకర్‌యాదవ్, సిబ్బందితో కలిసి సీసీ కెమెరాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లోని పార్కింగ్ ప్రాంతాలను అడ్డాగా చేసుకుని మద్యం సేవించే వారితో పాటు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టనున్నారు. సీసీ కెమెరాల ద్వారా అనుమానాస్పద కదలికలను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసరాల్లో ప్రశాంతమైన, సురక్షిత వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా ఈ భద్రతా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. 25 నిఘా కెమెరాల ఏర్పాటుతో మల్లికార్జున ఆలయ పరిసరాల్లో పోలీసుల నిఘా మరింత పటిష్టం కానుంది.

# సమర యోధులకు సలాం

**-నిజాం నిరంకుశతత్వం పై యోధుల యుద్ధం-నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం**

**సాయుధ పోరులో వీరోచిత పోరాటం- రజాకర్లపై పోరాటంలో అసిఫాబాద్ యోధుల పాత్ర కీలకం**

**..నేడు తెలంగాణ "విమోచన దినోత్సవం"**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( మీడియా టుడే ):**

నిజాం నిరంకుశ పాలన ను కూలదోయాడానికి జరిపిన సాయుధ పోరాటంలో ఆసిఫాబాద్ కు చెందిన సమరయోధుల పాత్ర అమోఘమైనది. నిజాం మొండి వైఖరి పై భారత ప్రభుత్వ సైన్యం చర్యల్ని ప్రారంభించిన నాటి నుంచి జరిగిన ఆఖరు ఐదు రోజుల పోరాటం అత్యంత కీలకమైనది. ఆనాటి పోరాట సంఘటనలు నేటికీ ఈ ప్రాంతంలో గొప్ప ఘట్టాలుగా నిలిచిపోయాయి ప్రాణాలను పణంగా పెట్టి ఆసిఫాబాద్ ప్రాంత సమరయోధులు అలుపెరుగని పోరాటాలు చేశారు. ఇక్కడి యువకులు మహారాష్ట్రలోని చంద్రపూర్ బల్లార్షా ధాబా లలో ప్రత్యేక మిలటరీ శిక్షణ శిబిరాలలో సాయుధ శిక్షణను పొందారు. పంజాబ్ రెజిమెంట్ మేనేజర్ గహున్ పర్యవేక్షణలో వీరికి సాయుధ శిక్షణను ఇచ్చారు. చంద్రపూర్ మిలటరీ శిక్షణ క్యాంపు ఇన్చార్జిగా గోపాల్ శాస్త్రి దేవకర్ ఉప క్యాంపు ఇన్చార్జిగా రేవయ్యలు ఉన్నారు. ఆసిఫాబాద్ కు చెందిన ప్రముఖులు రామచంద్రరావు పైకాజి వీరికి ఆర్థిక సహాయం అందించారు. పైకాజీ తో పాటు అన్నాజీ, కొండా లక్ష్మణ్ బాపూజీ వ్యూహాత్మక కర్తలుగా వ్యవహరించారు. చీల శంకర్, చీల విఠల్, బోనగిరి వెంకటేశం, నాగేంద్రయ్య, తాటిపెల్లి తిరుపతి, వామన్ రావు ,శంకర్, రేవయ్య రామ్ సింగ్ వైరాగరే తో పాటు పలువురు యువకులు సాయుధ శిక్షణ పొంది భారత మిలటరీ కి అండగా నిజాంపై తిరుగుబాటు పోరాటంలో పాల్గొన్నారు. వీరి స్ఫూర్తితో సామాన్య పౌరులు సైతం కథనరంగంలో దూకారు. 1947 పైకాజి పై డిప్యూటీ కలెక్టర్ సమక్షంలో హత్యాయత్నం కూడా జరిగింది. చాందా క్యాంపులో శిక్షణ పొందుతూ భారత సైనిక దళాలకు అండగా ఉంటూ ప్రాణాలు తెగించి రణరంగం లో దూకిన ఆసిఫాబాద్ సమరయోధులు నిజాం లొంగుబాటుకు వీరుర్ పోలీస్ స్టేషన్ ధ్వంసం చేసిన సంఘటనలో పాల్గొన్నారు. ఈ సంఘటనలో ఆసిఫాబాద్‌కు చెందిన బోనగిరి వెంకటేశం ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్నాడు. గ్రానైడ్ పేలుడు దెబ్బ తాకి తీవ్ర రక్తస్రావంతో పడిపోయాడు. వెంకటేశం తో పాటు ఆసిఫాబాద్ కు చెందిన చీల శంకర్ ,చీల విట్టల్, రామ్ సింగ్, తిరుపతి, నాగేంద్రయ్య, విటల్ చాందావార్‌లు ఈ ఘటనలో పాల్గొన్నారు. అనంతరం మాణిక్ కూడా పోలీస్ అవుట్ పోస్ట్ పై దాడి చేశామని తాండూరు పోలీస్ స్టేషన్ ఖజానా దోపిడీ చేసి ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. రజాకార్ల అరాచకాలకు తెరవేసి హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో కలుపుకునేందుకు అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశాలతో 13- 9- 1948న పోలీస్ యాక్షన్ ప్రకటించారు. 1948 సెప్టెంబర్ 13:- భారత ప్రభుత్వం నిజాం పాలనపై మిలటరీ యాక్షన్ ప్రకటించింది అదే రోజున చంద్రపూర్ నుంచి సైనిక దళాలు హైదరాబాద్ వైపు కదలాయి 10 ట్యాంకులు 10 ట్రక్కులు ముందుకు సాగాయి. 1948 సెప్టెంబర్ 13 రాత్రి:- మహారాష్ట్ర సరిహద్దున వర్ధ నది రైల్వే వంతెనకు నిజాం రజాకార్లు బాంబును అమర్చారు దీన్ని పసిగట్టిన సైనికులు రజాకారులను హతమార్చి బాంబును తొలగించారు. సెప్టెంబర్ 14: బల్లార్షా సమీప సాస్త్రిప్రాంతంలో జరిగిన పోరాటంలో పదిమంది ఉద్యమకారులు మృతి చెందారు. ఆసిఫాబాద్ కు చెందిన సమరయోధులు ఇదే రోజు వీరూర్ రైల్వే స్టేషన్ ధ్వంసం చేశారు. ఈ సంఘటనలో గ్రనేడ్ పేలి అసిఫాబాద్ కు చెందిన బోనగిరి వెంకటేశం కాలికి తీవ్ర గాయం అయింది.. సెప్టెంబర్ 15 మాణిక్ గూడ నిజాం



పోలీసు అవుట్ పోస్టుపై ఉద్యమకారులు దాడి చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు ఆసిఫాబాద్ వాంకిడి మధ్య గల బుధల్ ఘాట్ వంతెనను రజాకార్లు పేల్చివేశారు సెప్టెంబర్ 16:- సిర్పూర్-బెజ్జుర్ నిజాం పోలీసుల ఔట్ పోస్టులు భారత సైన్యం స్వాధీనం చేసుకుంది దహేగం మండలం పెసర్కుంట వద్ద పొంచి ఉన్న 200 మంది రజాకార్లకు సైన్యానికి మధ్య భీకర పోరాటం జరిగింది. ఈ సంఘటనలో 19 మంది ఉద్యమకారులు మరణించారు. పలువురు బీబ్రా వాసులు గాయపడ్డారు చివరకు బిబ్రా పోలీస్ స్టేషన్ సైనికపరమైంది. సెప్టెంబర్ 17:- పోరాటంలో చివరి ఘట్టం నిజాం సర్కారు భారత సైన్యానికి లొంగిపోయింది హైదరాబాద్ సంస్థానం భారత ప్రభుత్వంలో విలీనమైంది. సెప్టెంబర్ 18:- ఆసిఫాబాద్ జిల్లా జైలులో సుమారు 200 మంది ఉద్యమ ఖైదీలు గేట్లు తెరుచుకొని స్వేచ్ఛ భారతం లోకి వచ్చారు నిజాం ప్రభువు రైలులో వస్తున్నారని తెలిసి మాణిక్ గుడా నుంచి రేచిని వరకు రైల్వే లైన్ వెంట ఉద్యమకారులు కాపలా కాసి అతన్ని మట్టుపెట్టేందుకు ప్రయత్నిం చారు. అయితే ఆరోజు ఈ మార్గంలో రాలేదు. ఇలా ఈ ఐదు రోజులపాటు ఆసిఫాబాద్ ప్రాంతంలో జరిగిన పోరాటంలో మన సమరయోధులు వీరోచితంగా పోరాడారు.

# మానవత్వంతో ముందుకొచ్చిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి

**హార్ట్ ఎటాక్‌తో మృతి చెందిన మున్సిపల్ శానిటేషన్ డ్రైవర్ ఎండి చాంద్ ఖాన్..**

**కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేత..**



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 16**

జగిత్యాల మున్సిపల్ శానిటేషన్ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి చాంద్ ఖాన్ హార్ట్ ఎటాక్‌తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిత్యావసర వస్తువులను అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని, భవిష్యత్తులో కూడా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సత్కారం విద్యార్థులకు ప్రోత్సాహం

**యాచారం, సెప్టెంబర్ 16(మీడియా టుడే**



మండల పరిధిలోనీ నందివనపర్తి గ్రామంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నందివనపర్తి గ్రాూా పి.టి. శ్రీనివాస్‌ను జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రథమ బహుమతులు సాధించిన పాఠశాల విద్యార్థులను అభినందించి నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. ఖ-17 వాలీబాల్, ఖ-14 వాలీబాల్, ఖ-14 కబడ్డీ విభాగాల్లో విద్యార్థులు ప్రథమ స్థానాలు సాధించడం పట్ల అసోసియేషన్ అధ్యక్షులు నూకం కృష్ణ, కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. విద్య, క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# నర్సంపేట ప్రెస్ క్లబ్ ఆడ్ హాక్ కమిటీ ఎన్నిక

**కన్వీనర్ గా ఆనందరావు,కో కన్వీనర్లుగా మరో నలుగురు**



**నర్సంపేట, సెప్టెంబర్ 16 (మీడియా టుడే)**

వరంగల్ జిల్లాలోని నర్సంపేట ప్రెస్ క్లబ్ అడ్ హక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. బుధవారం నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్ లో మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. నర్సంపేట ప్రెస్ క్లబ్ ఎన్నిక కోసం జర్నలిస్టుల అభివృద్ధి కోసం జరిగిన సమావేశంలో పలు విధాలుగా చర్చించారు. ప్రెస్ క్లబ్ ఎన్నిక విధివిధానాలు బైలా రూపొందించడానికి కోసం అలాగే ఎన్నికల నిర్వహణ పట్ల గత కమిటీ అధ్యక్షతన నూతన ప్రెస్ క్లబ్ అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేయగా కన్వీనర్ తో పాటు మరో నలుగురు కోకన్వీనర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన ప్రెస్ క్లబ్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ గా కలువల ఆనందరావు, కో కన్వీనర్లుగా పోడేటి అశోక్, వంచ రాజేందర్ రెడ్డి, వడ్లకొండ రాజ్ కుమార్ గౌడ్, ఊరటి రాజులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మాజీ అధ్యక్షులు కామగోని శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ క్లబ్ కార్యదర్శి అబ్బు వెంకట్ రెడ్డి, కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, జర్నలిస్టులు రడం శ్రీనివాస్ గౌడ్,కుండె సురేష్, కారుబోతుల విజయ్ కుమార్ గౌడ్, గొడిశాల సదానందం గౌడ్, పొన్నగంటి స్వామి,వడ్లకొండ పవిత్రన్ గౌడ్, బుర్ర వేణు గౌడ్,మేర్గు మోహన్, ముత్తోజు కిరణ్, ఎర్రబెల్లి విద్యాసాగర్,ఆగారపు స్వామి, మహాదేవుని జగదీష్, కందుల శ్రీనివాస్ గౌడ్,గాదం రవి,పిట్టల కుమార్,జట్టబోయిన సాంబమూర్తి, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్,ప్రసాద్ రెడ్డి,మధు, నరసింహారెడ్డి ,ఇబ్రహీం, వెంకటనారాయణ గౌడ్,ప్రదీప్,రాము, మురళీధర్, చంద్రమౌళి ,దిలీప్ ,అనిల్, శ్రీకాంత్, ఎల్లాగౌడ్,రాజు,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ వారియర్స్‌తో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సమావేశం

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 16)**

జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆధ్వర్యంలో జిల్లా "జఎవతీ జతీఅఎవ ఔతీతీఅశీతీం" తో అవగాహన సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో సైబర్ భద్రత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించడం సైబర్ బుల్లీయింగ్ ఆన్‌లైన్ గేమింగ్ వల్ల కలిగే ప్రమాదాలు,నకిలీ ప్రొఫైల్స్, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత గోప్యత పరిరక్షణ తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు అందుబాటులో ఉన్న న్యాయ పరిరక్షణ గురించి కూడా వివరించారు. ఈ సందర్భంగా "ఏష్ట్రఱఅఎ దీవటశీతీవ "శీబ జశ్రీఱఎఎ" (క్లిక్ చేసే ముందు ఆలోచించండి) అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అనుమానాస్పద లింకులు, సందేశాలు, ఫోన్ కాల్స్ లేదా ఆన్‌లైన్ ఆఫర్లకు స్పందించే ముందు వాటి నిజానిజాలను నిర్ధారించుకోవాలని, వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఌూలు మరియు బ్యాంకింగ్ సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని అన్నారు పిల్లలు మరియు యువత సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్‌ను బాధ్యతా యుతంగా ఉపయోగించేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని సమావేశంలో పిలుపు



నిచ్చారు సురక్షితమైన బాధ్యతాయుతమైన ఇంటర్నెట్ వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావడంలో జఎవతీ జతీఅఎవ ఔతీతీఅశీతీం చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

# వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారసులు కమ్యూనిస్టులే

**మతోన్మాదం మన్వాదుల నుండి దేశాన్ని రక్షించుకుందాం**

**బెల్లంకొండ వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు**

**నడిగూడెం, సెప్టెంబర్ 16(మీడియా టుడే)-:** తెలంగాణ సాయుధ రైతంగ పోరాట వారోత్సవాల సందర్భంగా బుధవారం రోజున నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరల, జాగిరి దారులకు వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల స్ఫూర్తితో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలని, నాటి చరిత్రను, పోరాట స్ఫూర్తిని, వారి త్యాగాన్ని మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందూ, ముస్లింల మధ్య జరిగిన వివాదంగా చిత్రీకరిస్తున్న వక్రీకరణ విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నాడు తెలంగాణ ప్రాంతంలో నైజాం సర్కార్, జమీందారులు, భూస్వాములు, రజాకార్ల నిర్బంధ వెట్టి చాకిరికి, దోపిడికి వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ,రైతులు వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, వృత్తిదారులు ఐక్యంగా దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి పోవాలని ఎర్రజెండా నాయకత్వంలో సాగించిన మహోత్తరమైన పోరాటమే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని తెలిపారు. ఈ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు దక్కిందని, 4 వేలకు పైగా గ్రామాలు విముక్తి పొంది గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసుకున్నారని, 4 వేలకు పైగా ప్రజలు, కమ్యూనిస్టు యోధులు, రైతులు, కూలీలు వృత్తిదారులు చనిపోయారని తెలిపారు. కౌలు రైతులకు భూములపై హక్కును కల్పించే కౌల్దారి చట్టాన్ని సాధించామని చెప్పారు. నాటి యోధుల పోరాట ఫలితంగా నేడు పేదలు అనుభవిస్తున్న ఇనాం భూములు, అసైన్డ్ మెంట్ భూములు, చెరువు శిఖం భూములు వంటివి సాధించుకున్నారని చెప్పారు. ఇలాంటి చరిత్ర కలిగిన పోరాటాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ వక్రీకరించడమంటే వారి దిగజారుడు విధానానికి నిదర్శనమని చెప్పారు. ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టడం కోసం అమరుల రక్తతర్పణం గావించిన ప్రతి గ్రామంలో సభలు, ఊరేగింపులు జరిపి మత ఉన్మాదులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నేడు అభివృద్ధి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల భూములను లాక్కొని కార్పోరేట్



శక్తులకు కట్టబెడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సాయిధ పోరాట స్ఫూర్తితో భూమి, ఇండ్ల స్థలాలు, ఇండ్లు, సంక్షేమ పథకాల అమలుకై ఐక్యంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందుగా రత్నవరం గ్రామ తొలి సర్పంచ్ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ పగడాల రామ్ రెడ్డి గారి చిత్రపటానికి గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . అట్లాగే తెలంగాణ సాయి ద రైతాంగ పోరాట యోధులు కన్నెబోయిన లింగయ్య గారి చిత్రపటానికి మాజీ సర్పంచ్ పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి గార్లు నివాళులర్పించడం జరిగింది. కన్నెబోయిన నరసయ్య గారి చిత్రపటానికి మాజీ సర్పంచ్ పసుపులేటి వినయ వర్ధన్ గార్లు నివాళులర్పించడం జరిగింది. గ్రామ పెద్దలు స్థానిక వార్డు మెంబర్లు ఘనంగా అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కన్నె బోయినసైదయ్య అభ్యుదయ అకాడమీ రాష్ట్ర నాయకులు మొలుగూరి సురేష్, పగడాల రామ్ రెడ్డి గారి ప్రథమ కుమారుడు బుచ్చి రెడ్డి గ్రామ పెద్దలు సోమా వీరయ్య, కాసాని శ్రీనివాసరావు, కూరాకుల కృష్ణమూర్తి,పల్లి సంజీవరెడ్డి, కన్నబోయిన భాస్కరరావు, కన్నెబోయిన ఉప్పలయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు వార్డు మెంబర్లు మిరియాల శ్రీను,కూరాకుల వెంకటేశ్వర్లు, రామిని భూపాల్ రెడ్డి, బెల్లంకొండ రాంబాబు, కలకొండ వీరయ్య, మాజీ ఉపసర్పంచ్ మో లుగురు ఉపేందర్, పగడాల శ్రీనివాస్ రెడ్డి ఆర్.ఎం.పి వీఎల్ఎన్ గౌడ్, రామిని నర్సిరెడ్డి , కూరాకుల శ్రీరాములు, పగడాల రామకృష్ణారెడ్డి, పోలంపల్లి చిన్న వీరయ్య,మిర్యాల గురుస్వామి, రాజుల వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు

# విపత్తు వేళ ఆపదమిత్రలదే కీలక పాత్ర

### తొలి నిమిషాల్లోనే స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించాలి: కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (మీడియా టుడే):** విపత్తులు సంభవించినప్పుడు తక్షణమే స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో ఆపదమిత్రలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండలోని 6వ బెటాలియన్ తెలంగాణ స్పెషల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ ఆపదమిత్రల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. బెటాలియన్‌కు చేరుకున్న కలెక్టర్‌కు సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా, జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గోదావరి వరదలు, ఆకస్మిక వరదలు, పట్టణ ప్రాంతాల్లో నీటిముంపు, అటవీ అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి విపత్తులు సంభవించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అధికారిక సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకునేలోపు స్థానికంగా శిక్షణ పొందిన ఆపదమిత్రలు ప్రాథమిక సహాయక చర్యలు చేపడితే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. విపత్తు సమయంలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక అప్రమత్తత, సమయస్ఫూర్తి, పరిస్థితిని వేగంగా అంచనా వేసే సామర్థ్యం, సరైన నిర్ణయం తీసుకునే నైపుణ్యం అవసరమన్నారు. శిక్షణలో ఎస్‌ఓపీ, సమాచార ప్రసారం, రెస్క్యూ పరికరాల వినియోగం, బృంద సమన్వయం వంటి అంశాలను పూర్తిగా నేర్చుకోవాలని సూచించారు. మాక్‌డ్రిల్స్, క్షేత్రస్థాయి సాధనతో నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలన్నారు. అవసరమైన రెస్క్యూ పరికరాలు, కిట్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు .6వ బెటాలియన్ కమాండెంట్ మాట్లాడుతూ... విపత్తు సంభవించిన తొలి కొన్ని నిమిషాలు అత్యంత కీలకమన్నారు. శిక్షణలో బోట్ నిర్వహణ, తాళ్ల సహాయంతో రక్షణ చర్యలు, రాక్ క్లైంబింగ్, వివిధ రకాల ముడుల వినియోగం వంటి ప్రాక్టికల్ అంశాలపై పూర్తి నైపుణ్యం సాధించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఆపదమిత్రలకు శిక్షణ కిట్లను అందజేశారు. సెప్టెంబర్ 16 నుంచి 22 వరకు జరిగే శిక్షణలో విపత్తుల రకాలు, ముందస్తు చర్యలు, విపత్తు సమయంలో స్పందన, అనంతర సహాయక చర్యలు, ప్రథమ చికిత్స, రెస్క్యూ పరికరాల వినియోగం, బోట్‌ను అమర్చడం, విడదీయడం, నిర్వహణ, తాళ్ల సహాయంతో రక్షణ, రాక్ క్లైంబింగ్ తదితర అంశాలపై సైద్ధాంతిక, ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ మార్గదర్శకాల మేరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ నిర్వహిస్తున్నారు. నెహ్రూ యువ కేంద్రాలు, ఎన్‌ఎస్‌ఎస్, మై భారత్, స్కౌట్స్ అండ్ గైడ్స్ తదితర సంస్థల ద్వారా ఎంపికైన యువతకు శిక్షణ ఇస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 416 మంది ఆపదమిత్రులకు శిక్షణ ఇవ్వనుండగా, తొలి విడతగా 120 మందికి శిక్షణ ప్రారంభించారు. శిక్షణ పొందుతున్న ప్రతి ఆపదమిత్రకు మూడేళ్లపాటు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్ శ్రీధర్ రాజా, అసిస్టెంట్ కమాండెంట్ మరియా దాస్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో సుచిత్ర, పోలీసు, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల అధికారులు, శిక్షకులు, ఆపదమిత్రలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై వివాదా ఆస్పద పుస్తకం రచిస్తున్న హమారా ప్రసాదు వెంటనే అరెస్టు చేయాలి.

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 16):** ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై వివాదాస్పద పుస్తకం రచిస్తున్న హమారా ప్రసాద్‌ను అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని బుధవారం మాల మహానాడు ఆధ్వర్యంలో అచ్చంపేట పోలీస్ స్టేషన్ లోఫిర్యాదు చేశారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని కల్పిత నాయకుడుగా పేర్కొంటూ వివాదాస్పద పుస్తకం రాస్తున్నట్లు ఆరోపణలు చేస్తున్నా హమారా ప్రసాద్ అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ప్రజల గౌరవాన్ని పొందుతున్నారని, ఆయనపై అవమానకరమైన లేదా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వల్ల సామాజికంగా ఉద్రిక్తతలు ఏర్పడే అవకాశం ఉందని మాల మహానాడు ప్రతినిధులు పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు సామాజికంగా ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉన్నందున, సంబంధిత వ్యాఖ్యలను పరిశీలించి చట్టప్రకారం కేసు నమోదు చేసి హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడే వారిపై ఎలాంటి పక్షపాతం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు అనిల్, పాండు, రాజమౌళి, బాల్ చంద్ర , బాబు, రాజ్ కుమార్,అంజి , పాల్గొన్నారు.

# వరి ధాన్యం సేకరణ పకడ్బందీగా నిర్వహించాలి

### రైస్ మిల్లుల్లో నిల్వ ఉన్న ధాన్యంపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలి

### లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేయాలి



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( సెప్టెంబర్ 16)**

గద్వాల జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు నిబంధనల ప్రకారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు అక్టోబర్ 1వ తేదీ నుంచే అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి సౌకర్యాలతో పనిచేసేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్‌లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు,తేమ నిర్ధారణ యంత్రాలు అందుబాటులో ఉంచాలని సూచించారు రైతుల వద్ద నుండి అదనపు చార్జీలు (హమాలీ,గన్ని బ్యాగులు మొదలైనవి) వసూలు చేయకూడదని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు ధాన్యం తేమ శాతాన్ని తప్పనిసరిగా పరీక్షించి నమోదు చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో మూవ్‌మెంట్ రిజిస్టర్ నిర్వహిస్తూ రోజువారీ వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ఒక ఇన్‌చార్జి తప్పనిసరిగా ఉండాలని, బయటి వ్యక్తులను అనుమతించకూడదని ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, అందులో టోల్ ఫ్రీ నంబర్, కనీస మద్దతు ధర, బోనస్ తదితర వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ధాన్యం నిలువల కోసం అవసరమైన బఫర్ గోదాములను గుర్తించాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పోలీసు అధికారులు కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం జిల్లాలోకి రాకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు రవాణా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు. ఓపీఎంఎస్‌లో వివరాలను రోజువారీగా అప్‌డేట్ చేయాలన్నారు రైతులకు చెల్లింపులు సమయానికి పారదర్శకంగా జరిగేలా చూడాలని బిల్లులు పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి ముందస్తు శిక్షణ ఇవ్వాలని తెలిపారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎంపిక చేసిన మిల్లులకు వెంటనే తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రం నుంచి మిల్లులకు ధాన్యం రవాణా చేసే సమయంలో దూరాన్ని పరిగణనలోకి తీసుకుని, సాధ్యమైనంత తక్కువ దూరంలో ఉన్న మిల్లులకు పంపేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నందున, విజిలెన్స్ అధికారులు కూడా రైస్ మిల్లుల్లో తనిఖీలు నిర్వహించనున్నట్లు అలాగే కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. రైస్ మిల్లుల్లో గతంలో కొనుగోలు చేసిన ధాన్యం నిల్వలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. తనిఖీల వివరాలను డీజీఎస్‌సీ/పీవీ యాప్ ద్వారా నమోదు చేసి, నివేదికలను సక్రమంగా సమర్పించాలని సూచించారు. తప్పుడు నివేదికలు సమర్పించినా, క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించకుండా నివేదికలు నమోదు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయా మండలాల్లో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ధాన్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో పోలీసు శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధు మోహన్,జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల మేనేజర్ విమల, జిల్లా వ్యవసాయాధికారి వీరప్ప, కో–ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మఎల్డిఎం శ్రీనివాసరావు, తహసీల్దార్లు మండల వ్యవసాయ అధికారులు డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలి

### బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 16**

: మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచనాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు మొక్కుబడిగా మాత్రమే. జీ ఓ.విడుదల జేసారని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించే పరిస్థితి చూస్తే చాలా బాధాకరంగా ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో లాంచనంగా ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవం రాక్షస నిరంకుశ నిజాం ప్రభుత్వం నుండి విముక్తి జరిగిన దినమని గుర్తు చేశారు. రాక్షస కోరల నుండి బయట



పడ్డ తెలంగాణ ప్రజలు ఈ శుభ దినాన్ని అత్యంత ఉత్సాహంతో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ చింతలపల్లి తిరుపతిరెడ్డి మండల కార్యవర్గ సభ్యులు గూడెల్లి భాస్కర్ , ఉప సర్పంచ్ కొట్టే తిరుపతి పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో అక్రమ నిర్మాణాలు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: దమ్మెగూడ సెప్టెంబర్ 16**

కీసర మండలం దమ్మెగూడ రెవెన్యూ సర్వేనెంబర్ 442 ఇందిరమ్మ కాలనీ ఫేస్ –1 లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రికి రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఈ విషయంలో రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలు తొలగించాలని లేనియెడల జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## లక్ష్మాపూర్, నడింపల్లి గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 16):**

అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో మరియు లక్ష్మాపూర్ గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డు లను మాజీ ఎంపీపీ రామనాథం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిరాములు, గ్రామ సర్పంచ్, లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ సక్కు నాయక్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణపతి హోమం

### - కార్యక్రమాన్ని నిర్వహించిన మహావాది జలజ సత్యనారాయణ దంపతులు

### - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



మంథని సెప్టెంబర్ 16 (మీడియా టుడే):గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గణపతి హోమం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహావాది జలజ సత్యనారాయణ దంపతులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చతుర్థి దీక్ష తీసుకున్న అనంతరం ఉద్యాపన కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంథనిలో అతి పురాతనంగా తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు మహావాది దయానంద్ తెలిపారు. దయానంద్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు విశేషంగా జరుగుతున్నాయి.

## వార్డు సభ్యుల సమస్యలు పరిష్కరించాలి



**యాచారం, సెప్టెంబర్ 16(మీడియా టుడే):**

వార్డు సభ్యుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యాచారం మండల వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడు తలారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీల్లో ప్రజలచే ఎన్నికైన వార్డు సభ్యులకు తగిన గౌరవం ఇవ్వాలని కోరారు. పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిధుల ఖర్చుల వివరాలను తెలుసుకునే హక్కు వార్డు సభ్యులకు ఉందని సత్యనారాయణ పేర్కొన్నారు. వార్డు సభ్యులను గ్రామ కార్యదర్శులు చులకనగా చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వి. మహేష్, సంజీవరెడ్డి, రామకృష్ణ, పోలే శివ, కంబాలపల్లి కుమార్, కొండ్రెడ్డి రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 'రండి, ప్రతిభను చాటి స్ఫూర్తినివ్వండి'

**గీతం హైదరాబాదులో ఆకట్టుకున్న -బోధనేతర సిబ్బంది సాంస్కృతిక ఉత్సవం**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 16 :**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని విద్యాపరమైన ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ), బోధనేతర సిబ్బంది(ఎన్.టి.ఎస్)లలో ప్రతిభ ,సృజనాత్మకత, సామూహిక స్ఫూర్తిని చాటిచెప్పే ఒక ఉత్సాహభరితమైన వేడుక అయిన ఎన్.టి.ఎస్. సాంస్కృతిక ఉత్సవం 2026ను బుధవారం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు ప్రారంభించారు. విశ్వవిద్యాలయం యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రమాణాలు, ఆకాంక్షలకు అనుగుణంగా, సిబ్బంది తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని, వృత్తిపరమైన అభివృద్ధిని స్వీకరించాలని, ఇంకా అధిక సామర్థ్యం కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు. గీతం మూడు ప్రాంగణాలలో బోధనేతర సిబ్బంది అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా, ఉద్యోగులు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి, సహోద్యోగులతో మమేకమవ్వడానికి, మరింత భాగస్వామ్యం, సహకారం, స్నేహభావాన్ని పెంపొందించుకోవడానికి సీఏఐఏ ఒక వేదికను సృష్టించింది. ఈ కార్యక్రమంలో పలువురు బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచిన వారికి జ్ఞాపికలు, గుర్తుండిపోయే బహుమతులు అందజేశారు. 'రండి, ప్రదర్శించండి, వేడుక జరుపుకోండి, స్ఫూర్తినివ్వండి' అనే ఈ ప్రత్యేకమైన, ఆనందదాయకమైన వేదికను సృష్టించినందుకు సీఏఐఏకు సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

# రౌడీషీటర్లు, అనుమానితులకు డీఎస్పీ కౌన్సెలింగ్

**- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక.**




**మణుగూరు, సెప్టెంబర్ 16 (మీడియా టుడే):**
మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీట్ వ్యక్తులకు డీఎస్పీ రవీందర్‌రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎలాంటి అల్లర్లకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు.చెడు నడవడికకు దూరంగా ఉంటూ సమాజంలో బాధ్యతాయుతంగా జీవించాలని, ఎలాంటి నేరాలకు పాల్పడకుండా చట్టాలను గౌరవించాలని సూచించారు. నేర కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కౌన్సెలింగ్‌లో భాగంగా రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీట్ వ్యక్తుల వేలిముద్రలను సైతం సేకరించారు. వారి కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డితో పాటు సీఐ నాగబాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నాయి వృత్తిదారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి



**ములుగు, సెప్టెంబర్ 16:( మీడియా టుడే)**
అంతర్జాతీయ నాయి దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేల్పుగొండ సతీష్ నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.సతీష్ మాట్లాడుతూ నాయి వృత్తి కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, తరతరాలుగా కొనసాగుతున్న నైపుణ్యంతో కూడిన సేవా వృత్తి అని అన్నారు. సమాజానికి నాయి వృత్తిదారులు అందిస్తున్న సేవలకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిదారులు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వాలు అవసరమైన సహకారం అందించాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ వృత్తిదారుల అభ్యున్నతికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఆధునిక పద్ధతుల్లో వృత్తి నిర్వహణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వడంతో పాటు ఆధునిక పరికరాల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. వృత్తిదారులకు ఆర్థిక భరోసాతో పాటు సామాజిక భద్రత, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో చిన్న దుకాణాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ అన్నారు. వృత్తిదారుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించాలని కోరారు. వృత్తి అభివృద్ధికి రుణ సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాలు, పరికరాల కొనుగోలుకు ఆర్థిక సహాయం వంటి పథకాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.నాయి బ్రాహ్మణ సమాజానికి చెందిన వృత్తిదారులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు. హక్కులు, సంక్షేమం కోసం సంఘటితంగా కృషి చేయడంతో పాటు యువతకు వృత్తిపరమైన శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను పెంచేందుకు సంఘం తరఫున కృషి చేయాలని నిర్ణయించారు.సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు మురహరి కుమారస్వామి, వేల్పుగొండ రఘువీర్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎం. శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. సతీష్, జిల్లా కోశాధికారి ఎన్. వేణు, నాయకులు ఎం. సంపత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో 8 కోట్లతో భారీ సెంట్రలైజ్డ్

## కమ్యూనిటీ కిచెన్ ప్రారంభించిన: మంత్రి పొన్నం ప్రభాకర్




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 16 :**
కరీంనగర్ జిల్లాలో పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఉదయం ఆకలితో తరగతి గదులకు రాకుండా.. వారికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించి ఆకలిని తరిమి అక్షరానికి అండగా నిలవడమే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు.కరీంనగర్ మార్కెట్‌యార్డులో తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఇంప్లిమెంటేషన్ పార్ట్‌నర్‌గా కలిసి సుమారు రూ.8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన భారీ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి ప్రారంభించారు. అనంతరం కిచెన్‌లో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను పరిశీలించారు.విద్యే పిల్లలకు గొప్ప ఆస్తి అని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. గతంలో విద్యార్థుల ఎదుగుదలకు భూములు, నిధులు వంటి ఆస్తులు ఉండేవని, ఇప్పుడు పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని అన్నారు. ఇటీవల జరిగిన సిప్ సర్వేలో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలను పరిశీలించినప్పుడు ఉన్నత చదువులు చదివిన కుటుంబాలే మెరుగైన స్థాయిలో ఉన్నట్లు గుర్తించిన విషయాన్ని ప్రస్తావించారు. అందుకే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచుతున్నామని, ఇప్పుడు విద్యార్థులకు ఉదయమే నాణ్యమైన అల్పాహారం అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తల్లిదండ్రులు మద్దతు ఇవ్వాలని కోరారు.

**ఆకలితో చదువుకు ఆటంకం ఉండొద్దు:**
ఆకలితో ఉన్న పిల్లవాడు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేడని మంత్రి అన్నారు. విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఏకాగ్రత, జ్ఞానాత్మక సామర్థ్యం, తరగతి గది భాగస్వామ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల హాజరు, సమయపాలన, విద్యా పనితీరు మెరుగుపడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు, ముఖ్యంగా ఉదయమే ఉపాధి కోసం వెళ్లే తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం ఆర్థికంగా, సమయపరంగా ఉపశమనం కల్పిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు వంట, ఆహార నిర్వహణ బాధ్యతల నుంచి విముక్తి పొంది బోధనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

**కరీంనగర్‌లో 49,025 మందికి అల్పాహారం:**
కరీంనగర్‌లో సుమారు రూ.8 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సెంట్రలైజ్డ్ కిచెన్‌కు రోజుకు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే సామర్థ్యం ఉందని మంత్రి తెలిపారు. 17 మండలాల్లోని 669 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఈ బ్రేక్‌ఫాస్ట్ సేవలు అందుతాయని చెప్పారు. మొత్తం 49,025 మంది విద్యార్థులు ప్రతిరోజూ ప్రయోజనం పొందుతారని వివరించారు. కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల విద్యార్థులకు ఈ కిచెన్ ద్వారా అల్పాహారం అందుతుందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా హుస్నాబాద్‌లో 16,544 మంది, మానకొండూర్‌లో 8,645 మంది, చొప్పదండిలో 7,481 మంది, కరీంనగర్‌లో 16,355 మంది విద్యార్థులు లబ్ధి పొందుతారని చెప్పారు. రాష్ట్రంలో ఇది ఆరవ కమ్యూనిటీ కిచెన్ అని మంత్రి తెలిపారు. ఇక్కడి నుంచి 17 మండలాల్లో దాదాపు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం పంపిణీ జరుగుతుందని చెప్పారు.

**అధునాతన యంత్రాలతో ఆహార తయారీ:**
కిచెన్‌లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఇడ్లీ, దోశ, పూరీ, బోండా, సాంబార్ తయారు చేసే మిషన్లు ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. పాత్రలు శుభ్రం చేసే మిషన్లు, పాల కేంద్రం, ఆహార పదార్థాల టెస్టింగ్ ల్యాబ్, కూరగాయలు కట్ చేసే మిషన్లు, కూరగాయలు కడిగే మిషన్లు, చట్నీ పౌడర్ తయారీ మిషన్లు కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. వాటి పనితీరును స్వయంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కౌంటియా దాస స్వామీజీ, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కవులు, కళాకారులకు పుట్టిల్లు కరీంనగర్

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 16 :**
దేశంలో ఎక్కడా లేనంత మంది కవులు, కళాకారులు కరీంనగర్ సొంతం అని మధుపాలీస్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ బుక్ అద్భుతం అని విద్యా సంస్థలకు, యువతకు ఎంతో ఉపయోగపడే పుస్తకం. మోదీజీ చరిత్రను పుస్తక రూపంలో తెలుగు వారికి అందించండి అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాయి మానేరు స్కూల్ లో మధుపాలీస్ పుస్తకావిష్కరణ. కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ సహా పలువురు హాజరు. కవులు, కళాకారుల పుట్టిల్లు కరీంనగర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తాను దేశమంతా పర్యటిస్తున్నానని, అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాని చెప్పిన బండి సంజయ్ కరీంనగర్ లో ఉన్నంత మంది కవులు, కళాకారులు మరే జిల్లాలోనూ లేరని చెప్పారు. సమాజానికి ఎంతో సేవ చేస్తున్న కవులు, కళాకారులు పుట్టిల్లు కరీంనగర్ నుండి తాను ఎంపీగా, మంత్రిగా కొనసాగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈరోజు కరీంనగర్ లోని మంకమ్మ తోట సాయి మానేరు స్కూల్ లో కవి, రచయిత, ఎస్సారార్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, లయన్ కెప్టెన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సమకాలీన అంశాలపై రాసిన ఆర్టికల్స్ తో రూపొందించిన పుస్తకాన్ని మధుపాలీస్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, మానేరు స్కూల్స్ అధినేత అనంత రెడ్డి, టీబీఎస్ఎస్ అధ్యక్షుడు దాస్యం సేనాధిపతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఏమన్నారంటే..నేను దేశమంతా తిరుగుతున్నాను. అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నా. కానీ దేశంలో ఎక్కడా లేనంత మంది కళాకారులు కరీంనగర్ లో వున్నారు. వీరంతా సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారు. అందులో డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఒకరు. ఇక్కడ నేను ఎంపీగా, మంత్రిగా ఉండటం నా అదృష్టం.మధుపాలీస్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ పేరుతో లయన్ కెప్టెన్, ఎస్సారార్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి రాసిన ఆర్టికల్స్ ను ఈ విధంగా పుస్తక రూపంలో తీసుకురావడం, నా చేతుల మీదుగా ఆ పుస్తకాన్ని రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే..ఈ 400 పేజీల పుస్తకం విద్యా సంస్థలకు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు ఎంతో ఉపయోగపడుతుంది.




కాలేజీ ప్రిన్సిపాల్ గా రిటైర్డ్ అయి విశ్రాంతి తీసుకోవాల్సిన మధుసూదన్ రెడ్డి అవిశ్రాంతంగా ఇలాంటి ఆర్టికల్స్ రాస్తూ సమాజానికి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. రేపు ప్రధానమంత్రి మోదీ జన్మదినం. ఒకనాడు విదేశాలకు వెళతానంటే వీసా కూడా నిరాకరించిన దేశాలు సైతం నేడు మోదీ సేవలను చూసి రెడ్ కార్పెట్ తో స్వాగతం పలుకుతున్నాయి. ఆయన సాష్టాంగ పడుతున్నయి. మోదీ సేవను చూసి సగటు భారతీయుడు సైతం నేను ఇండియన్ అని గల్లా ఎగిరేసేలా పని చేస్తున్నారు. అంతటి గొప్ప చరిత్ర కలిగిన మోడీ గురించి ఎన్నో విషయాలున్నాయని, వాటిని పుస్తక రూపంలో తెలుగు వాళ్లకు అందించాల్సిన అవసరం ఉంది. ధుసూదన్ రెడ్డిని కలవడం అంటే చరిత్రను తరచి చూడటమే. ఇలాంటి పుస్తకాన్ని ఆయన మాత్రమే రాయగలరు.

# భవిష్యత్తును అంచనా వేస్తూ, సుస్థిరత సాధించండి

**ఆతిథ్య ఉపన్యాసంలో గీతం విద్యార్థులకు డాక్టర్ బొబ్బా ఉద్బోధ**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 16 :**
బ్యాటరీ అధునాతన సాంకేతికతలపై పట్టు సాధించాలని, మరీ ముఖ్యంగా ఇంటెలిజెంట్ బ్యాటరీ పరిజ్ఞానం ద్వారా వర్తమానాన్ని తెలుసుకుంటూ, భవిష్యత్తును అంచనా వేస్తూ, సుస్థిరమైన రేపటిని సాధ్యం చేసుకోవాలని స్మార్ట్ ఎకో ఎలక్ట్రిక్ డ్రైవ్స్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డాక్టర్ ఫణీంద్రబాబు బొబ్బా సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'బ్యాటరీ ఆరోగ్య పర్యవేక్షణ, పునర్ వినియోగంలో ఏఐ, ఎంఎల్ వినియోగం' అనే అంశంపై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డాక్టర్ బొబ్బా, బ్యాటరీ ఆరోగ్య పర్యవేక్షణ (బీహెచ్ఎం), ఆరోగ్య స్థితి (ఎస్ఓహెచ్), మిగిలిన ఉపయోగకర జీవితం (ఆర్.యూఎల్), ముందస్తు నిర్వహణ, బ్యాటరీ పునర్వినియోగం, మరోసారి వినియోగించడం వంటి వాటిపై దృష్టి సారిస్తూ, ఎలక్ట్రిక్ వాహనాలు, శక్తి-నిల్వ వ్యవస్థలలో కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) యొక్క పెరుగుతున్న పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. వోల్టేజ్, కరెంట్, ఉష్ణోగ్రత, ఛార్జ్-డిశ్చార్జ్ సరళి వంటి బ్యాటరీ పారామితుల యొక్క ఏఐ/ఎంఎల్-ఆధారిత విశ్లేషణ, బ్యాటరీ ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి, క్షీణత, వైఫల్యాలను ముందుగా ఊహించడానికి భద్రతను పెంచడానికి, బ్యాటరీ జీవితకాలాన్ని పొడిగించడానికి ఎలా సహాయపడుతుందో డాక్టర్ బొబ్బా విరించారు. ఏఐ-ఆధారిత బ్యాటరీ గుర్తింపు, వర్గీకరణ, పదార్థాల పునరుద్ధరణ, పునర్ వినియోగం గురించి కూడా ఆయన చర్చించారు. వలయాకార, సుస్థిర బ్యాటరీ ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో వాటి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించడానికి కేస్ స్టడీలతో పాటు ఆయన చేసిన పరిశోధన ప్రచురణలను కూడా చూపారు. విద్యార్థుల ప్రశ్నలకు బదులిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేల సమక్షంలో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, డాక్టర్ బొబ్బాను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఈఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ పి.వి. రామకృష్ణ సమన్వయం చేశారు.

# బాలాపూర్ గణనాథుని దర్శించుకున్న ఉన్నతాధికారులు



**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 16 న్యూస్**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బాలాపూర్‌లో ప్రతిష్ఠించిన ప్రసిద్ధ గణనాథుడిని దర్శించుకునేందుకు ఉన్నతాధికారులు విచ్చేశారు. కమిషనర్ శ్రీ వి.సి. సజ్జన్నర్, హైడ్రా కమిషనర్ శ్రీ ఏ.వి. రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ కర్ణన్ బాలాపూర్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఉన్నతాధికారులను ఘనంగా సత్కరించారు. శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. బాలాపూర్ గణేష్ ఉత్సవాల ప్రత్యేకత, భక్తుల ఏర్పాట్లు, ఉత్సవాల నిర్వహణ తదితర అంశాలను కమిటీ సభ్యులు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ చందర్‌ను పరామర్శించిన అందెల శ్రీరాములు



**బాలాపూర్ ( మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 16 న్యూస్**

నమస్తే తెలంగాణ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ చందర్ గారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు గారు బుధవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా చందర్ గారి ఆరోగ్య పరిస్థితిని శ్రీరాములు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యానికి సంబంధించిన వివరాలను తెలుసుకుని, ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని శ్రీరాములు ఆకాంక్షించారు. అనంతరం కొద్దిసేపు చందర్ గారితో మాట్లాడి ధైర్యం చెప్పారు. జర్నలిస్టు చందర్ గారు త్వరగా కోలుకుని సాధారణ జీవితం కొనసాగించాలని శ్రీరాములు ఆకాంక్షించారు. ఈ పరామర్శ సందర్భంగా ఇరువురి మధ్య పలు విషయాలపై ఆత్మీయంగా సంభాషణ జరిగింది.

# డిజిటల్ పంట నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ విస్తరణ అధికారి డి. వెంకటేష్**


**ఈ నెల 30 వరకు పంట వివరాల నమోదుకు అవకాశం**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16 (మీడియా టుడే):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ పంట నమోదు (సర్వే) కార్యక్రమాన్ని మొటకొండూర్ మండలంలోని చాడ రెవిన్యూ పరిధిలో గల 6 గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి డి. వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక సిబ్బంది నేరుగా గ్రామాల్లోని రైతుల పొలాల వద్దకు వెళ్లి సాగు వివరాలను నమోదు చేస్తున్నారని తెలిపారు. చాడ, ముత్తిరెడ్డిగూడెం, కొండాపురం, నాంచారిపేట, కదిరేనిగూడెం, కాటేపల్లి గ్రామాల రైతులు సాగు చేసిన పంట, సర్వే నంబర్, సాగు విస్తీర్ణం తదితర పూర్తి వివరాలను సిబ్బంది డిజిటల్ విధానంలో నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఈ డిజిటల్ సర్వే ఆధారంగానే భవిష్యత్తులో ప్రభుత్వం రైతుల నుంచి పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని వారు స్పష్టం చేశారు. కాబట్టి సర్వే సిబ్బంది పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండి, తమ వివరాలను కచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు డిజిటల్ పంట నమోదుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంత్రి రాజు, డి సి ఎస్ సర్వేయర్ మల్లం వినయ్,తదితరులు పాల్గొన్నారు.

# నీలపల్లి లక్ష్మీ చిత్ర పటానికి నివాళులు అర్పించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16(మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నీలపల్లి కవిత మాతృమూర్తి నీలపల్లి లక్ష్మి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# పోషణ మాసాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు వివరాలు నమోదు చేయాలి**

**సామ్, మామ్, ఎస్ యూ డబ్ల్యూ పిల్లల ఇండ్లకు సూపర్ వైజర్లు వెళ్లి పరిశీలించాలి**

**మెనూ ప్రకారం వేడి వేడి భోజనం ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పోషణ మాసంపై వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ సమీక్ష**




**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 16 :**

జిల్లాలో పోషణ మాసాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 9వ తేదీ నుంచి అక్టోబర్ 08వ తేదీ వరకు చేపట్టనున్న పోషణ అభియాన్ జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆయా శాఖల ఉన్నతాధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించారు. 9వ జాతీయ పోషణ మాసంపై రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ముందుగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం జిల్లాలో పోషణ మాసం షెడ్యూల్, కార్యాచరణ ప్రణాళిక ను వివరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మన అంగన్వాడీ .. మన బాధ్యత కింద అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అత్యాధునిక వసతులు, లైట్లు, ఫ్యాన్లు, ఆర్ఓ వాటర్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తు, బరువు ప్రతి నెలా తప్పనిసరిగా చూడాలని, ఆ వివరాలు అంగన్వాడీ యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వారిలో సామ్, మామ్, ఎస్ యూడబ్ల్యూ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పిల్లల ఇంటికి అంగన్వాడి సూపర్ వైజర్లు వెళ్లాలని, పోషకాహారం, సంరక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. వారికి బాలామృతం.. బాలామృతం ప్లస్ ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు. ఎదుగుదల లోపం, ఇతర ఇబ్బందులు ఉన్న పిల్లలను డీఈఐసీ కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. పోషణ లోపం, తీవ్ర పోషణ లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి అదనపు పోషకాహారం అందించడంతోపాటు వైద్య శాఖ సిబ్బంది సమన్వయంతో వైద్య పరీక్షలు చేపట్టి పిల్లలు సాధారణ స్థితికి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి రోజూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వేడి వేడిగా ఇవ్వాలని సూచించారు. ఈ నెల 21వ తేదీన అన్ని అంగన్వాడీ కేంద్రాల లో అంగన్వాడీ మేనేజ్మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో వార్డు ఆఫీసర్లు తమ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ చేయాలని ఆదేశించారు. ఆయా కేంద్రాల లోపల, బయట పరిశుభ్రత పనులు చేయించాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఎస్ఓ డీఎం గోపాల్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాదును ఎమ్మటే అరెస్టు చేయాలి-ఎమ్మార్పీఎస్



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు 16(మీడియా టుడే):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అనుచిత వ్యాఖ్యలు చేసి కల్పిత నాయకుడు అన్న హమారాప్రసాదును ఎమ్మటేఅరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది. బిజెపి ఆర్ఎస్ఎస్ కు తొత్తులుగా మారిన అమర ప్రసాద్ అంబేద్కర్ ని కల్పిత నాయకుడు అనడం యావత్తు దళిత జాతిని అవమానపరిచినట్లుగా భావిస్తున్నాం. ఎందుకంటే రెండు సంవత్సరాల 11 నెలలు 18 రోజులు శ్రమించి ప్రపంచంలోనే భారతదేశంలో అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కల్పిత నాయకులు అని సంబోధిస్తూ పుస్తకాన్ని తీసినటువంటి అమర ప్రసాద్ ఖబర్దార్ బిడ్డ నువ్వు ఎక్కడ దొరికిన దళిత నాయకులు ఊకోరు. సెప్టెంబరు 18 తారీకు నాడు విడుదల చేస్తున్న పుస్తకావిష్కరణను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వం కూడా స్పందించి అతన్ని వెంటనే అరెస్టు చేసి దేశంలో రాష్ట్రంలో ప్రజలు అల్లకల్లోలం గాకుండా సుభిక్షంగా ఉండాలంటే హమారా ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలని అలాగే పుస్తక ఆవిష్కరణ కూడా నిలిపివేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెల్ల రమేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎందుకంటే అతన్ని అరెస్టు చేయకపోతే రాష్ట్రంలో దళితులందరూ ఏకతాటి మీదకు వచ్చి రోడ్లమీదకి వస్తే అలజడులు అరాచకాలు కొట్లాటకు దారి తీస్తాయి కనుక రాష్ట్రమంతా అగ్నిగుండంగా మారే అవకాశాలుంటాయి అందుకే ప్రభుత్వం వెంటనే స్పందించి అతన్ని అరెస్టు చేయాలన్నారు. అదే సందర్భంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు(ఎం)మండలం అధ్యక్షులు కూరెళ్ళ మచ్చగిరి ఆధ్వర్యంలో కూరెళ్ల గ్రామంలో నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అంబేద్కర్ కు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కూరెళ్ల గ్రామ ఉపసర్పంచ హనుమంతుల రమేష్, ఐదవ వార్డ్ మెంబర్ భాష బోయిన లింగయ్య, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, కాంగ్రెస్ పార్టీ పిఎసిఎస్ డైరెక్టర్ భాష బోయిన సత్యనారాయణ, కూరెల్ల గ్రామం మాజీ సర్పంచ్ ఉప్పల నరసయ్య, భాష బోయిన ఎల్లయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, నార్కట పెల్లిసహదేవ్, మారుపాక మల్లేష్, తుమ్మలగూడెం సాయి, నార్కట్పల్లి నవీన్, ఉప్పల నవీన్, భాష బోయిన నరసయ్య, చంద్రయ్య, మర్రి పెల్లి రాములు, కూరెల్ల పాపయ్య, కూరెల్ల మచ్చగిరి, భాష బోయిన సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రెండేళ్లు విజయవంతంగా పూర్తి

**రాష్ట్ర,జిల్లాల మహిళా కాంగ్రెస్ కమిటీలు స్వాగతం పలికి కేక్ కట్ చేసి,శాలువాతో సన్మానం**

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16(మీడియా టుడే):**

బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా రెండేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ తరపున మంగళ హారతులతో స్వాగతం పలికి, కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, మహిళా నాయకులు మరియు కార్యకర్తలకు ప్రోత్సాహం అందిస్తున్న ఆయన నాయకత్వం స్ఫూర్తిదాయకం. ఆయన నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలంగాణ ప్రదేశ్ మహిళా ఉపాధ్యక్షురాలు డాక్టర్ రేఖా బోయలపల్లి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా




కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,వివిధ జిల్లాల మహిళా కమిటీలు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం

# రైతాంగం తీవ్ర ఇబ్బందులు

**యాదాద్రి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి**

**ఏ.ఐ.కె.ఎం.ఎస్. యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్**




**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16(మీడియా టుడే):**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందని, వర్షాలు లేక పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికే సాగు చేసిన పంటలకు కూడా తగినంత నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఏ.ఐ.కె.ఎం.ఎస్. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. ఆలేరులో ఏ.ఐ.కె.ఎం.ఎస్. ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ యా దాద్రి భువనగిరి జి ల్లాలో నెలకొన్న వర్షా భావ పరిస్థి తులను ప్రభుత్వం తక్షణమే పరిశీలించి యాదాద్రి భువనగిరి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, కరువు ప్రభావిత రైతులకు తక్షణ సహాయం అందించడంతో పాటు పంట నష్టపరిహారం, ఇతర సహాయ చర్యలు చేపట్టాలని, అదేవిధంగా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ముఖ్యంగా లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో-వోల్టేజ్ కారణంగా వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని తెలిపారు. యాదాద్రి జిల్లాలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గంధమల్ల, బస్వాపూర్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలోని అనేక ప్రాంతాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి ఇవి కీలకమని అన్నారు. రైతాంగాన్ని వర్షాభావం, కరువు, అప్పుల భారంతో పాటు విద్యుత్, సాగునీటి సమస్యల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఏ.ఐ.కె.ఎం.ఎస్. ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలను కొనసాగిస్తామని బేజాడి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, చిరబోయిన రాజయ్య,బాల మల్లేష్, మోతిలాల్, రాఘవరెడ్డి, రామచంద్రు, గోపాల్ రెడ్డి, మురళి, పాకాల నరేష్, సరిత, మేకల వెంకటేష్, అన్రెడ్డి బాల్ రెడ్డి, మంకయ్య, అంజిరెడ్డి, మషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ హమారా ప్రసాద్

**అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం**




**నిర్మల్ పట్టణం : (మీడియా టుడే) సెప్టెంబర్ 16**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు, కించపరిచే పోస్టులు చేసిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ మండలాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై ప్రభుత్వం, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన 'కల్పిత నాయకుడు' పుస్తకాన్ని అడ్డుకోవాలని కోరారు. అనంతరం హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు.కార్యక్రమంలో పలువురు జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న దరువు భోజన్న**

నిరసన కార్యక్రమంలో సారంగాపూర్ గ్రామానికి చెందిన ప్రజా కళాకారుడు దరువు భోజన్న తనదైన శైలిలో డప్పు వాయిద్యంతో పాల్గొన్నారు. డప్పు దరువులతో కార్యక్రమంలో ఉత్సాహాన్ని నింపారు. ఆయన కళా ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# వలిగొండలో ఘనంగా ప్రపంచ నాయి బ్రాహ్మణుల దినోత్సవం

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 16**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణుల కులదైవమైన ధనవంతురి స్వామికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాయి బ్రాహ్మణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పుట్టుక నుండి మరణం వరకు సేవ చేసేది నాయి బ్రాహ్మణులేనని ప్రభుత్వం నాయి బ్రాహ్మణులను గుర్తించి 50 సంవత్సరాలు నిండిన నాయి బ్రాహ్మణులకు పెన్షన్ ఇవ్వాలని ఉచిత విద్యుత్, నాయి బ్రాహ్మణులకు రుణాలు మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగేల్లి వలి పట్టణ అధ్యక్షులు రాచమల్ల విజయ్ మాజీ అధ్యక్షులు నాగేల్లి కృష్ణ నాగేల్లి నాగేష్ నాగేల్లి పాండు రాచమల్ల ఉమాపతి నాగేల్లి ప్రభాకర్ సభ్యులు జంపాల భార్గవ్ రాచమల్ల వినోద్ కడారి దయాకర్ దడిపల్లి సతీష్ రాచమల్ల ప్రభాకర్ జంపాల మధు రాచమల్ల దినేష్ నాగేల్లి భాను ప్రజ్ఞాపూర్ విగ్నేష్ కడారి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ గణనాథుని దర్శించుకున్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్

**బాలాపూర్‌లో ఘన స్వాగతం పలికిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్పీకర్.. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘన సత్కారం**



**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 16 న్యూస్**

: మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్‌లో ప్రతిష్ఠాత్మకంగా కొలువుదీరిన ప్రసిద్ధ బాలాపూర్ గణనాథుడిని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బాలాపూర్‌కు విచ్చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాలాపూర్ గణనాథుని సన్నిధికి చేరుకున్న స్పీకర్ ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవాల ప్రత్యేకత, భక్తుల విశ్వాసం, ఉత్సవాల నిర్వహణ తదితర అంశాలను నాయకులు స్పీకర్‌కు వివరించారు. గణనాథుని దర్శనం అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించి గౌరవాభిమానాలు చాటుకున్నారు.

# బస్వాపురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

**భూములు కోల్పోయిన రైతులు అంటే పాలకులకు ఇంత చులకనా?**

**వారం రోజులలో బస్వాపురం నిర్వాసితులకు నష్టపరిహారం ప్రకటించకపోతే ప్రాజెక్ట్ పనులు అడ్డుకుంటా**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్**



బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన 97 మంది రైతులకు ప్రభుత్వం తక్షణం నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. భూములు కోల్పోయిన రైతులను పాలకులు నిర్లక్ష్య వైఖరికి చులకనగా చూస్తున్నారని వారం రోజులలో నిర్వాసితులకు నష్టపరిహారం ప్రకటిం చకపోతే ప్రాజెక్టు పనులను అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం సీపీఎం భువనగరి మండల కమిటీ ఆధ్వర్యంలో బస్వాపురం ప్రాజెక్టులో సర్వే నెంబరు 229 లోని 110 ఎకరాల 24 గంటల భూమిని కోల్పోయిన 97 మంది రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ బస్వాపురం గ్రామం నుండి ముత్తిరెడ్డిగూడెం మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు 8 కిలోమీటర్లు రైతులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్‌కుకి మెమోరండం సమర్పించిన అనంతరం నిర్వాసితుల రైతులను ఉద్దేశించి జహంగీర్ మాట్లాడుతూ సందర్భంగ మాట్లాడుతూ బస్వాపురం గ్రామంలోని 97 మంది రైతులు 60, 70 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని నమ్ముకోని ఆ భూములను సాగు చేసుకుంటూ జీవిస్తున్నా పేద రైతులు ప్రాజెక్టు నిర్మాణం వల్ల తమ జీవనాధారాన్ని పూర్తిగా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి అనేది మనిషికి ఆర్థికంగా సామాజికంగా ఎంతో విలువైనదిగా ఉపయోగపడుతుందని తెలిపారు. భూమి ఆర్థిక భద్రతతో పాటు సామాజిక భద్రతను కూడా కల్పిస్తుందని అన్నారు. సమాజంలో భూమి ఉన్నవారికి ప్రత్యేకమైన గౌరవం గుర్తింపు కూడా ఉంటాయని తెలిపారు. జీవనాధారమైన భూమినే ప్రాజెక్టులో కోల్పోతే పాలకులు, అధికారులు నేటికీ ఎలాంటి నష్టపరిహారం రైతులకు చెల్లించకపోవడం చాలా దారుణమని విమర్శించారు. పాలకులు మరియు అధికారుల ఈ ద్వంద్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా తక్షణం బస్వాపురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని లేకపోతే రైతుల తరపున సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు గోద శ్రీరాములు మద్దతుగా పాల్గొని మాట్లాడుతూ నిర్వాసితుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద వైఖరి ఆలంబిస్తుందని విమర్శించారు. అభివృద్ధి కోసం, ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతులను, నిర్వాసితులను ఎందుకు ప్రభుత్వం ఆదుకోదాన్ని ప్రశ్నించారు. బస్వాపురంలోని రైతులు గత ఏడు, ఎనిమిది సంవత్సరాలుగా నష్టపరిహారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా బస్వాపురం రైతులకు తక్షణం నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా మాట్లాడుతూ రాయగిరి రెవెన్యూ పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సర్వే నెం. 259లో ప్రభుత్వ భూమి కలిగిన రైతులకు ప్రాజెక్టు కాలువ తీసినప్పుడు నష్టపరిహారం చెల్లించారని అదే పద్ధతిలో బస్వాపురం ప్రాజెక్టులో ప్రభుత్వ భూమిని సాగుచేసు కుంటున్న భూములను కోల్పోయిన 97 మంది పేద రైతులకు కూడా తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని, స్థానిక శాసనసభ్యులు కూడా నిర్వాసితులన సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఏషాల అశోకు, కాంగ్రెస్ నాయకులు చిక్కుల వెంకటేష్, ప్రజాఫ్రంట్ నాయకులు బాలస్వామి, సిపిఎం నాయకులు మరియు నిర్వాసిత రైతులు ఉడత విష్ణు, అన్నంపట్ల కృష్ణ, మధ్యపురం బాల నరసింహ, నరాల చంద్రయ్య, మచ్చ వెంకట్ నరసయ్య, మచ్చ భాస్కర్, బుర్రు అనిల్, వడ్డెబోయిన వెంకటేష్, పాండాల మైసయ్య, కొండపురం యాదగిరి, చంద్రశేఖరు, రాజమణి, బాలమణి, రాధమ్మ, విజయలక్ష్మి, వెంకటేశం, లక్ష్మి, విజయ, మహేష్, బాలరాజు, వెంకటేష్, మల్లేష్, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ అంశాలకు ప్రథమ ప్రాధాన్యత

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**నియోజకవర్గస్థాయి ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 16 :**

ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన తాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుధ్యం, తదితర అంశాల్లో అలసత్వం వహించవద్దని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సూచించారు. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్ పూర్, పటాన్ చెరు బల్దియా డిప్యూటీ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్మన్లు, విద్యుత్, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్, క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు నాణ్యమైన కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలో రూ.345 కోట్ల రూపాయలతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కిష్టారెడ్డిపేట, అమీన్ పూర్ , తెల్లాపూర్ పరిధిలో నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు తరగతులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆధునిక వసతులు.. అత్యాధునిక సౌకర్యాలతో వీటిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా పవర్ ట్రాన్స్ఫార్మర్లు, నూతన సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. అక్టోబర్ మొదటి వారంలో పోచారం, లకడారం సబ్ స్టేషన్లు ప్రారంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. నూతన కాలనీలలో పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థకు చేరుకున్న స్తంభాల స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని.. అవసరమైతే సొంత నిధులతో స్తంభాలు కొనుగోలు చేసి ఇస్తానని అధికారులకు తెలిపారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల, జిన్నారం మున్సిపాలిటీల పరిధిలో రూ.75 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. 50 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగిలిన పనులు త్వరలో పూర్తి



చేయనున్నట్లు కమిషనర్లు తెలిపారు. పటాన్ చెరు, గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. పటాన్ చెరు మండల పరిధిలోని నందిగామ గ్రామంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని.. నిధుల కొరత ఉంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# కళా భారతి ఆడిటోరియం పనులను వేగవంతం చేయాలి

**కలెక్టర్ భవేష్ మిశ్రా**



**నిజామాబాదు సెప్టెంబర్ 16**
**(మీడియా టుడే ప్రతినిధి):**

: జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ స్థలంలో నిర్మిస్తున్న కళా భారతి ఆడిటోరియం పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. బుధవారం ఆయన ఆడిటోరియం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ వేడుకల కోసం అధునాతన సదుపాయాలతో గ్రౌండ్ ఫ్లోర్ సహా ఐదు అంతస్తులతో నిర్మిస్తున్న భవన సముదాయం పనుల వివరాల గురించి ఆర్ అండ్ బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేదిక, రెండు బ్యాంకెట్ హాల్స్, సుమారు 1400 మంది కూర్చునే సామర్థ్యంతో ఆడిటోరియం, ఆర్ట్ గ్యాలరీ పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఫ్రేమ్ వర్క్ పూర్తయినందున మిగతా పనులను కూడా వేగవంతంగా జరిపించాలని కలెక్టర్ సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం జిల్లా కేంద్రంలో సరైన వేదికలు లేనందున కళాభారతి ఆడిటోరియం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నాణ్యతతో జరిగేలా చూడాలన్నారు. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి అనువైన స్థలాల పరిశీలన అన్ని హంగులతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఎంపిక చేసిన స్థలాలను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం పరిశీలించారు. గుండారం గ్రామంతో పాటు, నాగారం నందిగుట్ట ప్రాంతాల్లోని స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆర్ అండ్ బీ ఈ.ఈ ప్రవీణ్, రెవెన్యూ శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు.

# ముగ్గురు సర్పంచులకు చెక్ పవర్ రద్దు

**జిల్లా కలెక్టర్.**

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 16):**

నిబంధనల ఉల్లంఘన అధికార దుర్వినియోగం ప్రభుత్వ నిధుల వినియోగంలో అవకతవకలపై జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. నాగర్ కర్నూలు జిల్లాలోని మొల చింతపల్లి, పెంట్లవెల్లి కారుకొండ గ్రామాల సర్పంచుల చెక్ పవర్ రద్దు చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. కోడేరు మండలం ఎత్తం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్లను సస్పెండ్ చేశారు. అధికార



దుర్వినియోగం పై చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16 (మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట మండలం చిన్నకందుకూరు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. గంధమల్ల శ్రీను మాతృమూర్తి గంధమల్ల యశోద ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లోడే కాటమయ్య తల్లి లోడే లక్ష్మీ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బుధవారం రోజు జంగిలి కొమరయ్య మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## శ్రీ దుర్గా మాత నూతన కమిటీ అధ్యక్షునిగా బొంకూరి మల్లన్న ఏకగ్రీవ ఎన్నిక




**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16 (మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మెయిన్ రోడ్ బస్టాండ్ వద్ద శ్రీదుర్గా మాత నూతన కమిటీ ఏకగ్రీవంగా ఏన్నుకొవడం జరిగింది. అధ్యక్షులు బొంకూరి మల్లన్న, కోశాధికారి అబ్బగాని సూదాకర్ గౌడ్, కమిటీ సభ్యులు మిట్టపల్లి పాండుగౌడ్,పుర్మ శేఖర్,ఏర్ర బాలరాజు, పార్వతి లింగమూర్తి గౌడ్,ఇమ్రాన్, జూకంటి శ్రీను,కొంగరి వెంకటేష్, శ్రీరాముల కరుణాకర్, మాటూరి నాగరాజు గౌడ్,కోలా క్రాంతి కుమార్ గౌడ్, బొమ్మెన భాస్కర్ గౌడ్, నీల మునిరాజు, మామిడాల సురేష్, నలవాల మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బెల్టు షాపులు నిర్వహిస్తే నీటి కనెక్షన్ బంద్

## కొలనుపాక సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ- వెంకటేష్



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గ్రామ సర్పంచ్ బెదురబోయిన యాకమ్మ వెంకటేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా యాకమ్మ మాట్లాడుతూ అక్రమంగా బెల్టు షాపులను నిర్వహిస్తే నీటి కనెక్షన్ ను బందు చేయిస్తామని ఆమె అన్నారు. అక్రమంగా ఇసుక తరలించే వారిని పట్టిస్తే వారికి 1000 రూపాయలు పారితోశికం చెల్లిస్తామని అన్నారు. అలాగే రోడ్ల విస్తరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామసభలో తీర్మానించానైనది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు మల్లయ్య, రమేష్,సంపత్, శంకర్, అఖిలపక్ష నాయకులు సోమిరెడ్డి,ఐలయ్య,అంజయ్య, రాజు గౌడ్, వీర మల్లయ్య, చాడ రాజు, సిద్ధి రాములు, శంకరయ్య, కొండల్, కుమ్మరిండ్ల లక్ష్మి, నిలుగొండ శశిరేఖ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి చర్యలు వేగవంతం చేయాలి

**ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ పునరావాస ప్రయోజనాలు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా సెప్టెంబర్16(మీడియా టుడే)** లొంగిపోయిన మావోయిస్టుల పునరావా సానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ పునరావాస ప్రయోజనాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సంబధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం, ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములు, ఉపాధి అవకాశాలు తదితర పునరావాస ప్రయోజనాలు కల్పించే అంశాలపై సమగ్రంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించి, అవసరమైన తదుపరి చర్యలపై నిర్ణయాలు తీసుకున్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి పునరావాస ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దరఖాస్తులు, ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి పునరావాస ప్రక్రియలో జాప్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జీ, ములుగు డీఎస్పీ రవీందర్, జిల్లా అధికారులు రామ్మోహన్, రవీందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మలరామారం కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు భారీ షాక్

**ఆ పార్టీలకు చెందిన మండల ముఖ్య నాయకులు టీఆర్పీలో చేరిక**

**మల్యాల గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకుడు బిట్టు శ్రీనివాస్ తన అనుచరులుతో మల్లన్న సమక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిక**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీలకు చెందిన బొమ్మలరామారం మండల ముఖ్య నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు.యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నరసింహులు, బొమ్మలరామారం మండల అధ్యక్షులు బూడిద శ్రీనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారికి పార్టీ కండువా కప్పి తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, తెలంగాణలో ప్రజలు రాజకీయ మార్పును కోరుకుంటున్నారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని అన్నారు. పార్టీలో చేరిన నాయకులు ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేయాలని సూచించారు. బొమ్మల రామారం మండలంతో పాటు ఆలేరు నియోజక వర్గంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని కోరారు.పార్టీలో చేరిన నాయకులు తమ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయాలని మల్లన్న సూచించారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలనుఆయన అభినందించారు.ఈ సందర్భంగా మల్యాల గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ బిట్టుతో పాటు ఆయన అనుచరులు గణేష్, స్వామి, వెంకటేశం, ఆంజనేయులు, శ్రీనివాస్ తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు.అలాగే మాంచినపల్లి, కేకే తండా, రామస్వామి తండాలకు చెందిన భానుచందర్, హరి మోహన్ నాయక్, శ్రీకాంత్ నాయక్, రమేష్ నాయక్, సిద్దు నాయక్, పాండు నాయక్, సురేందర్ నాయక్, సక్రు నాయక్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మాజీ జడ్పీటీసీ వైస్ చైర్మన్ ధనవత్ బీకు నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లోజన్ నాయక్, మండల కార్యదర్శి బాలశేఖర్, ఎస్టీ సెల్ నాయకులు మూడవత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు--కూలీల సమస్యలు పరిష్కరించాలి!

**ఎన్నికల హామీలను అమలు చేయాలి!**

**ఏ.ఐ.కె. ఎం.ఎస్.జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్**

**ఇఫ్టూ జిల్లా నాయకులు రేగు శ్రీశైలం**

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16(మీడియా టుడే):** రాష్ట్రంలో, దేశంలో రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని ఏ.ఐ.కె.ఎం.ఎస్. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, ఇఫ్టూ జిల్లా నాయకులు రేగు శ్రీశైలం డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 28, 29, 30 న ఖమ్మంలో జరిగే ఏ.ఐ.కె.ఎం.ఎస్. జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బేజాడి కుమార్, రేగు శ్రీశైలం మాట్లాడారు. రైతులకు పెట్టుబడి అవసరమైన సమయంలో రైతు భరోసా నిధుల విడుదలలో ఆలస్యం చేయడం వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం అందించడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర, రుణభారం నుంచి ఉపశమనం, సాగునీరు, నాణ్యమైన విత్తనాలు--ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో రైతులు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని బేజాడి కుమార్ అన్నారు. వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా ఉపాధి, కనీస వేతనాలు, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో కూలీ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటిం చినప్పటికీ, ఆ లక్ష్యం సాధనపై స్పష్టత లేకుండానే సంవత్సరాలు గడిచిపోయాయని బేజాడి కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున ఉద్యమించారని,



చివరకు ఆ మూడు చట్టాలను 2021లో రద్దు చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. రైతు--కూలీల సమస్యలను ఎన్నికల సమయంలో మాత్రమే ప్రస్తావించకుండా, వాటి పరిష్కారానికి ప్రభుత్వాలు బాధ్యత వహించాలని ఆయన అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మేకల వెంకటేష్, ఆర్.ఉదయ్,బి నరసింహులు, కే కృష్ణయ్య,బి సిద్ధులు,ఏ రంజిత్,బి కొమురయ్య,పి మల్లయ్య,ఎం ఉపేందర్, డి.రవి,బి మహేందర్, కె నర్సింహులు,బిక్షపతి,బి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాక లో రేపు తెలంగాణ వీర వనితల స్ఫూర్తి

**యాత్ర ముగింపు సభ ను జయప్రదం చేయండి**

**అఖిలభారత మహిళా సంఘం(ఐద్వా)జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ**




**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో బుధవారం రోజు ఐద్వా గ్రామ శాఖ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకులు చేత బట్టి పురుషులతో సమానంగా నైజాం సర్కారుకు భూస్వాములకు జాగిర్దారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనితలు చాకలి ఐలమ్మ మల్లు స్వరాజ్యం ఆరుట్ల కమలాదేవి లాంటి అనేకమంది వీరవనితల జీవితాలను నేటి మహిళలకు యువతకు వారి జీవిత చరిత్రను అందించడం కోసం సెప్టెంబర్ 17 సందర్భంగా అఖిల భారత మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తిలో 15-9-2026 ప్రారంభమై వీరనారిమణుల స్ఫూర్తి చిహ్నాలను దర్శించి వారికి నివాళులు అర్పిస్తూ రేపు 17 సాయంత్రం 5 గంటలకు కొలనుపాకలోని విప్లవ వీరనారి ఆరుట్ల కమలాదేవి విగ్రహానికి నివాళు లర్పించి అక్కడ బహిరంగ సభను నిర్వహించినట్లు ఆమె తెలిపారు ఈ బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన ఆరుట్ల కమలాదేవి గారు మహిళలు సాయుధ పోరాటం చేయడమే కాదు మహిళలకు విద్య కూడా అందించాలని సంకల్పంతో ఒక చిన్న గదిలో రజాకారులు భూస్వాముల కంటపడకుండా మహిళలకు పాఠశాల నిర్వహించి విద్య నేర్పించిన తెలంగాణ సావిత్రి బాయ్అని ఆమె ఈ సందర్భంగా కొనియాడారు అనంతరం గుండ్ల గూడెం గ్రామంలో మహిళా కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా చెక్కిళ్ల ఉపేంద్ర కార్యదర్శిగా కలమ్మ ను ఎన్నుకున్నారు కమిటీ సభ్యులుగా ఉపేంద్ర కళావతి అండలు సులోచన బి ధనలక్ష్మి సిహెచ్ సబిత ఏ సంతోష భీమగాని మహేశ్వరి చిక్కిల ఊర్వశి మేకల జంగమ్మ ఎర్ర సుగుణ తదితరులు ఎన్నుకోబడ్డారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం : నీలం మధు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 16 :** రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పాదయాత్ర చేపట్టడం గొప్ప విషయమని ప్రతి కార్యకర్త రాహుల్ ను ప్రధాని చేసేందుకు కృషి చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.దేశ ఐక్యత, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి లక్ష్యంగా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కొనసాగుతున్న జాతీయ పాదయాత్ర బుధవారం పటాన్‌చేరు నియోజకవర్గానికి చేరుకుంది. ప్రకాశం జిల్లాకు చెందిన న్యాయవాది, సామాజిక కార్యకర్త కాటూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పాదయాత్రకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముత్తంగి పుట్టి రింగ్ రోడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ముత్తంగి డివిజన్ పరిధిలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాటూరి వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి అభినందించారు. కాటూరి వెంకటేశ్వర్లు గత జూన్ 19న కన్యాకుమారి నుంచి తన పాదయాత్రను ప్రారంభించారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల మీదుగా ఇప్పటివరకు 1,500 కిలోమీటర్లకు పైగా కాలినడకన ప్రయాణించి తెలంగా ణలోని పటాన్‌చేరు నియోజక వర్గానికి చేరుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలు, అభిప్రాయాలు, ఆకాంక్షలను తెలుసుకుంటూ యాత్రను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన నాయకత్వం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు కొల్కురి నర్సింహారెడ్డి, కౌన్సిలర్స్ గోపాల్ రెడ్డి, దస్తగిరి, మన్నే రాఘవేంద్ర, సంపత్ రెడ్డి, నారాయణదాసు, మణికంఠ, సందీప్ గౌడ్, మాజీ సర్పంచులు రాజి




రెడ్డి, సుంకరి రవీందర్, జగన్, సీనియర్ నాయకులు ముత్తంగి అశోక్, మధు పంతులు, గడ్డ యాదయ్య, షాపురం నరసింహారెడ్డి, రుద్రారం లక్ష్మారెడ్డి , దండోరా నర్సింహ, గోపాలకృష్ణ, లక్డారం లక్ష్మ రెడ్డి, సంజీవ, సందీప్ యాదవ్, మైలారం శ్రీను, పాండు, శంకర్, ప్రకాష్ రాథోడ్, ప్రవీణ్, రంజిత్, రాజ్ గోపాల్,కాంగ్రెస్ నాయకులు శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు16(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఉన్న లో లెవెల్ బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిలుగా నిర్మించాలని సెప్టెంబరు 20, 21వ తేదీన పాదయాత్రను విజయవంతం చేయాలని బుధవారం రోజు వాల్ పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మండల కార్యదర్శి వెంకటేష్ మండల సహాయ కార్యదర్శి ఎం డి నయిమ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుర్రం రాజమణి, జల్ది రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు యాస బుజ్జి రెడ్డి, కల్వల నరసయ్య, మారుపాక అంజయ్య, బొబ్బల లాల్ రెడ్డి, మండల కౌన్సిల్ సభ్యులు ఆత్మకూర్ టౌన్ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఆలంశెట్టి వెంకటేష్, ఎలిమినేటి దామోదర్ రెడ్డి, కొమ్ము రామ నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలతోనే తెలంగాణకు విముక్తి

**కోదాడ, సెప్టెంబర్ 16 (మీడియా టుడే)–:**



నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణకు విముక్తి లభించింది అని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య పేర్కొన్నారు.. బుధవారం కోదాడ ఎమ్మెస్ కళాశాలలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.. ఎంతోమంది కమ్యూనిస్టు నేతలు తమ జీవితాలను తృణప్రాయంగా యించి నైజామునకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. అమరుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని వారు పిలుపునిచ్చారు.. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకుల దుశ్చర్యలను ఖండిస్తూ ఉద్యమించాలని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు నాగమణి రామ నరసయ్య స్వామి జి ఎల్ ఎన్ రెడ్డి హరికిషన్ రావు అప్పి రెడ్డి ఎస్ఎస్ రావు వేదిక సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కంటి ఆరోగ్యానికి నవ లిమిటెడ్ చేయూత

### - ఉచిత కంటి అద్దాల పంపిణీ

**పాల్వంచ,సెప్టెంబర్ 16 (మీడియా టుడే):**



నవ లిమిటెడ్ సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ కార్యాలయం చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ టి. రామారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత నెలలో నవ లిమిటెడ్, ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల సంయుక్తంగా పాల్వంచలోని 14 ప్రభుత్వ పాఠశాలల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి సుమారు 1,400 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. వారిలో 170 మందికి ఉచితంగా మందులు అందించగా, అవసరమైన విద్యార్థులకు నేడు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యాభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కృషిని అభినందించారు. సీఎస్ఆర్ హెడ్ సుధాకర్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆరోగ్యం, విద్య, జీవనోపాధి రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో సివిల్ హెడ్ పి. గోపాలకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. ప్రభావతి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఎస్ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి పోటీలకు భీమవరం విద్యార్థులు.


**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ఈ నెల 10 వ తేదీన ఖమ్మం జిల్లా కల్లూరు మినీ స్టేడియం లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖో –ఖో ఎంపికల్లో 110 మంది విద్యార్థినిలు పాల్గొనగా ప్రతిభ ఆధారంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు ఎర్రుపాలెం మండల పరిధిలోని వేమిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమవరం విద్యార్థులు శీలం,తేజశ్రీ , గండు. రాధిక, పమ్మి, వెంకటలక్ష్మి ఉస్మిత,తల్లపురెడ్డి. ఉదయలక్ష్మి సంజనఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఉపేందర్, వ్యాయామ దర్శకులు నరాల సాంబశివారెడ్డి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.ప్రతిభా ఆధారంగా ఎంపికైన విద్యార్థులు ఈ నెల 17 వ తేదీన హైద్రాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో జరిగే నాకౌట్ పద్ధతి లో జరిగే పోటీల్లో పాల్గొంటారు. అందులోనూ ప్రతిభ కలిగిన వారిని తెలంగాణ రాష్ట్ర ఖో –ఖో జట్టుకు ఎంపిక చేస్తారు. రాష్ట్ర స్థాయి లో మంచి ప్రతిభను కనబర్చి పాఠశాల కు గ్రామానికి,మండలానికి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఉపేందర్, సర్పంచ్ వంగల నాగేశ్వరరావు ఏ ఏ పి సిచైర్మన్ తులిసమ్మ, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు ఆకాంక్షిస్తూ అభినందించారు.

# రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టీపీసీసీ చీఫ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఈరవత్రి అనిల్,: మానాల

**నిజామాబాదు సెప్టెంబర్ 16 (మీడియా టుడే ప్రతినిధి):**
బాల్కొండ నియోజకవర్గం లో భీంగల్ పట్టణ కేంద్రంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దిగ్విజయంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ నాయకులు మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ , మాజీ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి కేక్ కటింగ్ చేసి మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భీంగల్ పట్టణ అధ్యక్షుడు పరస అనంతరావు మాజీ మండల అధ్యక్షుడు బోదిరే స్వామి మాజీ పట్టణ అధ్యక్షులు జై జై నరసయ్య మాజీ ఎంపీపీ కన్న సురేందర్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరేపల్లి నాగేంద్రబాబు బాల్కొండ మండలం మాజీ అధ్యక్షులు గున్నల వెంకటేష్ గౌడ్ బంగ్లా దేవేందర్ సుంకరి సురేష్ గట్టు మురారి మేకల శీను అనిల్ గౌడ్ పఠాని జేమ్స్ నరేందర్ శీను రవి రాజేశ్వర్ కల్పన గంగమణి ఎంకమ్మ బాల్కొండ మండల నాయకులు ఎర్గట్ల మండల నాయకులు వేల్పూర్ మండలం నాయకులు వివిధ గ్రామ సర్పంచ్లు ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు



# ఎన్టీఆర్ వీరాభిమాని హయగ్రీవచారికి అశ్రునివాళి

### అశ్రునయనాల మధ్య ముగిసిన అంత్యక్రియలు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 16 :**
తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త, ఎన్టీఆర్ వీరాభిమాని ఎర్రోజు హయగ్రీవచారి అంత్యక్రియలు బుధవారం కరీంనగర్‌లో కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల అశ్రునయనాల మధ్య ముగిశాయి. అంతకు ముందు ఆయన స్వగృహం వద్ద పార్థివదేహంపై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి, అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా శవయాత్ర నిర్వహించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.నిరుపేద కుటుంబానికి చెందిన హయగ్రీవచారి చిన్ననాటి నుంచి దివంగత నందమూరి తారక రామారావుకు వీరాభిమానిగా కొనసాగుతూ, తెలుగుదేశం పార్టీ పట్ల తనకున్న అభిమానాన్ని, నిబద్ధతను చివరి వరకు చాటుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ టీడీపీ శ్రేణులతో సన్నిహితంగా మెలిగేవారని పలువురు ↑ ↑ రి మృతివార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పార్థివదేహానికి నివాళు లర్పించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన మృతి టీడీపీ శ్రేణుల్లో విషాదాన్ని నింపింది.హయగ్రీవచారికి అంతిమ నివాళులు అర్పించిన వారిలో నాగుల బాల గౌడ్,దామెర సత్యం, శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి రవీందర్, అంబటి జోజిరెడ్డి, పుట్ట నరేందర్, రొద్ద శ్రీనివాస్, శ్రీధర్, తీగుట్ల రమేష్, సందబోయిన రాజేశం, దాసరి రామకృష్ణారెడ్డి, వైద భూపతి, శేఖర్ గౌడ్, జావిద్, బోలుమల్ల సదానందం, ఎర్రవెల్లి వినీత్, తదితరులు ఉన్నారు.

**ఎమ్మెల్యే కవ్వంపల్లి దిగ్భ్రాంతి**

టిడిపి సీనియర్ కార్యకర్త ఎర్రోజు అయగ్రీవ చారి ఆకస్మిక మరణం పై మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో ఉన్నప్పుడు ఈ విషయం తెలుసుకున్న ఆయన హయగ్రీవచారి మృతి పట్ల తీవ్ర విచారం సంతాపం వ్యక్తం చేశారు. తన క్లాస్మెంట్ అయిన హయగ్రీవ చారి తీవ్రమైన దుర్భర జీవితాన్ని గడుపుతూనే తెలుగుదేశం పార్టీలో తుది వరకు కొనసాగారని, అసెంబ్లీ సమావేశాల అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శిస్తానని ఆయన తెలిపారు.

**వంచ సంతాపం**

హయగ్రీవ చారి ఆకస్మిక మృతిపై తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి తీవ్ర వ్యక్తం చేశారు. అమెరికా లో ఉన్న ఆయన విషయం తెలుసుకుని సంతాప సందేశాన్ని విడుదల చేశారు

# క్షయ వ్యాధి నిర్మూలనకు సమన్వయంతో కృషి చేయాలి

### డీఆర్వో రాథోడ్ రమేష్

**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) సెప్టెంబర్ 16, 2026**
క్షయ వ్యాధి (టీబీ) నిర్మూలనకు వైద్య ఆరోగ్య శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి రాథోడ్ రమేష్ సూచించారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులకు అవగాహన, దిశానిర్దేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని సూచించారు. టీబీని కేవలం వైద్య సమస్యగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి, పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. టీబీ నిర్ధారణ అయిన వారికి ఉచిత చికిత్స నిరంతరాయంగా అందేలా చూడాలని, రోగులు మందులను క్రమం తప్పకుండా వినియోగించేలా పర్యవేక్షించాలని సూచించారు. కుటుంబ సభ్యులు, సన్నిహిత పరిచయస్తుల్లో అవసరమైన స్క్రీనింగ్ నిర్వహించడంతో పాటు రోగులకు పోషక సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్ మాట్లాడుతూ.. నిక్షయ్ మిత్రల ద్వారా టీబీ రోగులకు పోషకాహారం, సామాజిక సహకారం అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలను భాగస్వాములను చేయాలని సూచించారు. టీబీపై ప్రజల్లో ఉన్న అపోహలు, వివక్షను తొలగించేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. టీబీ లక్షణాలు




ఉన్నవారు వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలను చైతన్యపరచాలని అధికారులు సూచించారు. కుటుంబ సభ్యులు, సమాజం అండగా నిలిచి టీబీ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష మంది దివ్యాంగుల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయండి

### నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఆంగోత్ శంకర్


**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 16):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల దివ్యాంగుల సమావేశం అచ్చంపేట పట్టణంలోని దివ్యాంగుల భవన్ లో ఎన్ పి ఆర్డీ ఇండియా జిల్లా అధ్యక్షులు ఆంగత్శంకర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంగోత్ శంకర్ హాజరై మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యిందని విమర్శించారు. వెంటనే పింఛన్ 6 వేలకు పెంచాలని, స్థానిక సంస్థలల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్స్ చేశారు. డిమాండ్స్ సాధనకు హైదరాబాద్ లో నవంబర్ లో ఆత్మగౌరవ బహిరంగ సభ నిర్వహిస్తామని దివ్యాంగులు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

## 23 ఏళ్ల తర్వాత తొలిసారి సంగమేశ్వర ఆలయం వెలుగులోకి

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 16):**



కృష్ణా నదిలో నీటిమట్టం తగ్గడంతో నాగర్ కర్నూలు జిల్లా సోమశిల వద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సంగమేశ్వర ఆలయం వెలుగులోకి వచ్చింది. గత 23 ఏళ్లలో ఆరు నెలల ముందుగానే ఆలయ గోపురం బయటపడింది. ఇదే తొలిసారి కావడంతో శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 835 అడుగులకు చేరడంతో శిఖర భాగం కనిపిస్తుంది. భక్తులు దర్శనానికి తరలివస్తుండగా అర్చకులు శిఖరానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలతోనే చిన్నారులకు సరైన పోషణ : సీడీపీఓ చంద్రిక




**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే సెప్టెంబర్16:**
అంగన్వాడి కేంద్రాల ద్వారానే చిన్నారులకు , బాలింతలకు సరైనా పోషక ఆహారాలు అందుతాయని కొడకండ్ల ఐసిడిఎస్ సీడీపీఓ చంద్రిక అన్నారు. బుధవారంరోజు మండల కేంద్రం లోని 04వ సెంటర్ లో సర్పంచ్ దూలం మమత తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకర లోపం తో ఎంతో మంది చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రభుత్వం ఈ సమస్యను అరికట్టేందుకు పోషణ మాసం పేరుతో వివిధ కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఇందులో ప్రధానంగా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలను గూర్చి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చిన్నారులకు సర్పంచ్ అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సరళ, వివిధ సెంటర్లకు చెందిన టీచర్ లు , ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఓజోన్ పొర భూమికి ఒక రక్షక కవచం

**మీడియా టుడే సారంగాపూర్ (సెప్టెంబర్ 16)**



"ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని" పురస్కరించుకుని బుధవారం ఆలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణారావు, అటవీ క్షేత్ర అధికారి, నిర్మల్ హాజరై విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో ఓజోన్ పొర ప్రాముఖ్యతను వివరించారు. ఓజోన్ పొర భూమికి రక్షణ కవచంలా, రక్షక గొడుగులా పనిచేస్తూ సూర్యుడి నుంచి వచ్చే హానికరమైన అతినీలలోహిత (యువి) కిరణాల నుంచి జీవరాశులను కాపాడుతుందని తెలిపారు. ఓజోన్ పొరను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం మహమ్మద్ నజీర్ ఖాన్, ఉప అటవీ క్షేత్ర అధికారి, సారంగాపూర్ విద్యార్థులతో "ఓజోన్ పరిరక్షణ ప్రతిజ్ఞ" చేయించారు. ఈ కార్యక్రమంలో చంద్ర నాగకాంత్, ప్రధానోపాధ్యాయులు, మహమ్మద్ నజీర్ ఖాన్ ఐఎ. ఎా, సంధ్య, సంతోష్, వెన్నెల, సుజాత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రైతుల ఆవేదనలు

### ఇరిగేషన్ కార్యాలయంలో రైతుల నిరసన



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 16):**
సాగునీటి కోసం రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయంలో రైతుల నిరసన వ్యక్తం చేశారు.
నాగర్ కర్నూల్ జిల్లా గుంతకోడూరు, మల్కాపూర్ , వెంకటాపూర్ రైతులు ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. డి-26 కాల్వకు వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కాల్వల్లో జమ్ము, మట్టి తొలగించాలని రైతుల విజ్ఞప్తి చేశారు. నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాల్వలకు మరమ్మతులు చేసి నీటిని విడుదల చేయాలని కోరారు.

## నూతన సబ్ కలెక్టర్ సలోని చాప్రాకు అచ్చంపేట బీజేపీ నాయకుల శుభాకాంక్షలు



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 16):**
అచ్చంపేట పట్టణానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ కలెక్టర్ శ్రీమతి సలోని చాప్రాను బుధవారం అచ్చంపేట బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సబ్ కలెక్టర్ సలోని చాప్రాకు అచ్చంపేట నియోజకవర్గ ప్రజల తరఫున స్వాగతం పలికారు. అచ్చంపేట ప్రాంత అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అచ్చంపేట నియోజకవర్గంలో ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి బీజేపీ తరఫున సహకరిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అవసరాలకు ఉపాధ్యాయుల చేయూత

**సొంత ఖర్చులతో గ్యాస్‌స్టవ్, రూ.18 వేల విలువైన మ్యూజిక్ సిస్టం అందజేత**




**నర్సంపేట సెప్టెంబర్ 16,మీడియా టుడే ,**
వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ఉన్న ఆదర్శ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు కట్టెలతో వంట చేస్తూ ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కలిసి తమ సొంత నిధులతో గ్యాస్‌స్టవ్‌ను కొనుగోలు చేసి మధ్యాహ్న భోజన ఏజెన్సీకి అందజేశారు. దీంతో కట్టెలతో వంట చేయాల్సిన ఇబ్బందులు తొలగనున్నాయి. అదేవిధంగా పాఠశాల అవసరాల కోసం సుమారు రూ.18 వేల విలువైన మ్యూజిక్ సిస్టంను కూడా ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో సమకూర్చి పాఠశాలకు అందజేశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పాఠశాల అవసరాలను తీర్చేందుకు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సహకరించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

# పేద విద్యార్థి జీవితానికి బాటలు వేసిన గురువు మూసా మహమ్మద్

### చదువుకు ఆర్థిక సాయం.. శిష్యుడి జీవితంలో గురువు చెరగని ముద్ర



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 16(మీడియా టుడే న్యూస్ )**
గురువు అంటే కేవలం పాఠాలుబోధించే వారుమాత్రమే కాదు.. శిష్యుల జీవితాలకు బాటలు వేసి, వారి భవిష్యత్తుకు పునాది వేసేవారని నిరూపించారు ఉపాధ్యాయులు మూసా మహమ్మద్. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం ముద్దునూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు కోయిల సాంబయ్య తన గురువు మూసా మహమ్మద్ పట్ల ఉన్న కృతజ్ఞతను భావోద్వేగంతో వ్యక్తం చేశారు. 2000 సంవత్సరంలో ఎంసెట్ కోచింగ్‌కు వేల రూపాయలు ఖర్చయ్యే రోజుల్లో, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న తనకు, తన మిత్రుడు వీరన్నకు గురువు మూసా మహమ్మద్ ఉచితంగా మ్యాథ్స్, ఫిజిక్స్‌లో కోచింగ్ ఇచ్చారని సాంబయ్య తెలిపారు. ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో ఏవైనా సందేహాలు వస్తే సెలవుల్లో గురువు వద్దకు వెళ్లి ప్రత్యేకంగా నేర్చుకునేవారమని గుర్తు చేసుకున్నారు. ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించిన అనంతరం కౌన్సిలింగ్‌కు రూ.10 వేల అవసరం కాగా, తన వద్ద చిల్లిగవ్వ కూడా లేని పరిస్థితిని గమనించిన మూసా మహమ్మద్ తన వద్ద డబ్బులు లేకపోయినా బయట నుంచి అప్పు తెచ్చి తన చదువుకు సహాయం చేశారని సాంబయ్య కన్నీటి పర్యంతమయ్యారు. అంతేకాకుండా తన సొంత ఖర్చులతో రెండుసార్లు కౌన్సిలింగ్‌కు తీసుకెళ్లి, కొత్తగూడెం--పాల్వంచ ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో మైనింగ్ ఇంజనీరింగ్ సీటు వచ్చేలా సహకరించారని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యలోనూ మొదటి, రెండో సంవత్సరాల్లో మ్యాథ్స్‌ను క్షుణ్ణంగా బోధించి తనకు ఎంతో అండగా నిలిచారని చెప్పారు. గురువు అందించిన మార్గదర్శకత్వంతో మంచి మార్కులతో ఇంజనీరింగ్ పూర్తి చేసి గోవాలోని ఓ కంపెనీలో ఉద్యోగం సంపాదించానని, అనంతరం ఆరోగ్య కారణాలతో అక్కడి నుంచి తిరిగి వచ్చి ప్రస్తుతం మరో ఉద్యోగం చేస్తున్నానని వివరించారు. "నా ఎదుగుదలకు మూలకారణమైన నా తల్లిదండ్రులను, నన్ను తీర్చిదిద్దిన నా గురువు మూసా మహమ్మద్ గారిని ఎన్నటికీ మరువను. ఆయన నాకే కాకుండా ఎంతో మంది పేద విద్యార్థులకు 8, 9, 10వ తరగతులతో పాటు ఇంటర్మీడియట్ మ్యాథ్స్‌ను ఉచితంగా బోధిస్తూ, ఆర్థికంగా కూడా అండగా నిలుస్తున్నారు. అందుకే భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఇంజనీర్స్ డే సందర్భంగా ప్రతి సంవత్సరం మా గురువుగారిని సన్మానించుకుంటాను" అని సాంబయ్య తెలిపారు. పేద విద్యార్థులకు విద్యను అందించడంతో పాటు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం చేస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న మూసా మహమ్మద్ సేవలను
పలువురు అభినందిస్తున్నారు.

# సెప్టెంబర్ 17న విలీన దినోత్సవంగా ప్రకటించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఫయాజ్

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 16):**
నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలో బుధవారం సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి. ఫయాజ్ డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు అనంతరం ఆయన. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని, లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనత సిపిఐదేనని, చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని ఆయన పేర్కొన్నారు. ఈ పోరాటంలో కీలకపాత్ర పోషించిన కమ్యూనిస్టుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని కోరారు. తెలంగాణలో భూస్వామ్య నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటం ఫలితంగా లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీకి ఉందన్నారు. వేలాదిమంది రైతులు కార్మికులు ప్రజలు పోరాటంలో పాల్గొని త్యాగాలు చేశారని పేర్కొన్నారు. చారిత్రక వాస్తవాలను పక్కనపెట్టి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్యని విమర్శించారు. నిజమైన చరిత్రను ప్రజలకు ముఖ్యంగా యువతకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు 1947 ఆగస్టు 15 దేశానికి స్వతంత్రం వచ్చిన తెలంగాణ నిజాం నవాబు నిరంకుశ పాలనకు దేశముక్లకు భూస్వా ములకు ఈ ప్రాంత ప్రజలను పీడిస్తూ వెట్టిచాకిరి బానిసత్వం కొనసాగిస్తూ మహిళలపై అత్యాచారాలు చేస్తూ ధమనకాండ నిర్వహించారు. దీనికి వ్యతిరేకంగా ఆనాడు దొడ్డి కొమరయ్య మగ్దూ మొయినుద్దీన్, రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి నాయకత్వాల ఆనాడు చాకలి ఐలమ్మ మల్లు స్వరాజ్యం చంద్ర రాజేశ్వర్ రావు ఇలా అనేకమంది నాయకత్వంలో వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాహితీయులై నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసి సుమారు 4500 మంది ప్రాణత్యాగం చేశారని సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగిన పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు చనిపోయారని 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ విలీనం జరిగిందని



కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సుమారు పది లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందని దేశంలోని పెద్ద పోరాటం తెలంగాణ సాయుధ పోరాటమేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి, బిజినపల్లి మండల కార్యదర్శి పి. కృష్ణాజి, మండల సహాయ కార్యదర్శి ఈర్ల భూపేష్, యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మధు గౌడ్, వడ్డేమాన్ శాఖ కార్యదర్శి సాయిలు, ఉషమ్మ, ముమ్మాయిపల్లికార్యదర్శి నారాయణ, పి రవి, స్వామి రాము, ప్రజానాట్యమండలి దళం తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో జరిగే రైతు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



**త్రిపురారం సెప్టెంబర్16**
**మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)**
నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరగనున్న రైతు సంఘం 36వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపునిచ్చారు. బుధవారం త్రిపురారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారి ఐలయ్య మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్యవాదం, వలసవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో రైతు సంఘం ఆవిర్భవించిందన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ పోరాటంలో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర రైతు సంఘానికి ఉందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతులను ఐక్యం చేసి అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక విద్యుత్ సంస్కరణలు, కార్పొరేట్ వ్యవసాయానికి అనుకూలమైన నిర్ణయాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో సుమారు ఏడాది పాటు దేశవ్యాప్త రైతాంగ ఉద్యమం జరిగిందన్నారు. ఆ ఉద్యమంలో వందలాది మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని, ఉద్యమం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఇది రైతుల పోరాట విజయమని పేర్కొన్నారు.

**సాగునీటి ప్రాజెక్టుల కోసం పోరాటాలు**

నల్లగొండ జిల్లాలో ప్రధానమైన ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను త్వరగా పూర్తి చేయాలని, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా దేవరకొండ, మునుగోడు ప్రాంతాలకు సాగునీరు అందించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు నిర్వహించినట్లు ఐలయ్య తెలిపారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ఆధునీకీకరించాలని, మూసీ నదిపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి కరువు సమయంలో నీటి నిల్వలను పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినట్లు చెప్పారు. జిల్లాలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే చిన్న నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని కూడా అనేక పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్ట్‌లను ఆధునీకరించి ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.

**భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి**

వివిధ అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ప్రభుత్వం పేదల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటోందని ఐలయ్య ఆరోపించారు. భూములు కోల్పోతున్న పేదలకు భూమికి భూమి ఇవ్వడంతో పాటు, 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ విలువకు మూడు రెట్లు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన నిలబడి రైతు సంఘం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించడంతో పాటు రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులను ఐక్యం చేయడంలో రైతు సంఘం ముందంజలో ఉందని తెలిపారు. రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయానికి సబ్సిడీలను పెంచి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

**15న లక్ష మంది రైతులతో బహిరంగ సభ**

నవంబర్ 15న నల్లగొండలో లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు నారి ఐలయ్య తెలిపారు. నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే అఖిల భారత మహాసభలకు సుమారు 29 రాష్ట్రాల నుంచి 2,000 మంది ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. ఈ మహాసభల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్తులో రైతు ఉద్యమాలను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రజలు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం త్రిపురారం మండల మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి కార్యదర్శి దైద శ్రీను, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**పాల్వంచ, సెప్టెంబర్ 16 (మీడియా టుడే):**
ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో పాల్వంచలోని నవభారత్ వెంచర్స్ లిమిటెడ్ పరిశ్రమ ప్రాంగణంలో ఓజోన్ పొర పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన అతినీలలోహిత కిరణాల నుంచి భూమిపై జీవరాశులను రక్షించడంలో ఓజోన్ పొర కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా అతినీలలోహిత బి కిరణాల ప్రభావం వల్ల మానవ ఆరోగ్యంతో పాటు పంటలు, మొక్కలు, సూక్ష్మజీవులు, ఇతర జీవరాశులపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూమిపై జీవరాశుల మనుగడకు ఓజోన్ పొర రక్షణ కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఓజోన్ పొర పరిరక్షణకు హానికరమైన శీతలీకరణ వాయువుల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత శీతలీకరణ విధానాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. భూమి వేడిమిని తగ్గించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఓజోన్ పొర పరిరక్షణకు సహకరించాలని సూచించారు. ఓజోన్ పొరను కాపాడుకోవడం ద్వారా మానవాళితో పాటు




సమస్త జీవరాశుల భవిష్యత్తును రక్షించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి కమిటీకి రామకోటి సంస్థ సన్మానం

**మట్టి గణపతిలో పాములపర్తి గ్రామం ఆదర్శం**

**భక్తిరత్న జాతీయ గ్రహీత రామకోటి రామరాజు**

**పర్యావరణ కృషి చేస్తున్న రామకోటి రామరాజుకు కమిటీ సన్మానం**



**మర్కూక్ సెప్టెంబర్ 16మీడియా టూ డే** వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలిచిన సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలోని మట్టి గణపతి కమిటీ సభ్యులను బుధవారం నాడు ఘనంగా సన్మానించి సీతారాముల చిత్రపటాన్ని అందజేశారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుడి మట్టి గణపతిని ప్రతిష్ఠించడం ద్వారా భక్తిని చాటుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడాలి అని అన్నారు.గత 22 సంవత్సరాలుగా మట్టి గణపతులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతుల ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లడం అభినందనీయమని రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు దేశాయి రాజశేఖర్ శర్మ, ఎడెల్లి మల్లేశం,సోమ వెంకటేశ్,ఉప్పరి నరేష్,వార్డ్ మెంబర్ మ్యాకాల శ్రీనివాస్, దొడ్డాచారి, సిలివేరి జయరాములు గౌడ్,దేవరాజు అంజంరాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

## దాతల సహకారంతో దేవాలయాల అభివృద్ధి

**పాండవులు వారి గుడి వద్ద బోరుకు కొబ్బరికాయ కొట్టి**

**ప్రారంభించిన త్రిపురం అంజన్ రెడ్డి**



**గరిడేపల్లి, సెప్టెంబరు 16: మీడియా టుడే:**
దాతల సహకారంతో దేవాదాయాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని మండల కాంగ్రెస్ పార్టీని అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలోని బుధవారం గ్రామానికి చెందిన కర్నె అరుణ లక్ష్మీనారాయణ సుమారు15 వేలు ఖర్చుతో గ్రామంలో ని పాండవుల వారి దగ్గర బోరును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడ0 జరిగింది. ఈ సందర్భంగా అంజన్ రెడ్డి మాట్లాడుతూ, దాతల సహకారంతో దేవాలయాల అభివృద్ధి జరగడం సూపర్ నామమని దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన కోరారు.. ఇట్టి కార్యక్రమంలో గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ- చంద్రయ్యగౌడ్, రెండో వార్డ్ నెంబర్ కర్నె అరుణ- లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకపోతులఅఖిల్, గరిడేపల్లి యూత్ కాంగ్రెస పార్టీ అధ్యక్షులు కానుగు అనిల్,మత్స్య సహకార సంఘం చైర్మన్ చామకూరి దశరథ,వైస్ చైర్మన్ ప్రధాని వెంకన్న, డైరెక్టర్ ప్రధాని అమరయ్య కుల పెద్దమనిషి చామకూర హరీష్ లింగం నాగయ్య చామకూరి అప్పయ్య పాల్గొన్నారు.

## వెంటాడే కలాలు సంకలనానికి కోదాడే జన్మస్థలి - జూలూరు గౌరీశంకర్



**కోదాడ, సెప్టెంబర్ 16 (మీడియా టుడే)-:**
తెలుగు సాహిత్య చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిన వెంటాడే కలాలు,వెనుకబడిన కులాలు సంకలనానికి కోదాడ పట్టణం జన్మస్థలి కావడం గర్వకారణమని పుస్తక సంపాదకుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 20న నిర్వహించనున్న బీసీ కవుల అలాయ్ బలాయ్ మరియు వెంటాడే కలాలు పుస్తక రజతోత్సవ పోస్టర్‌ను బుధవారం కోదాడలో ఆయన ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ నడిగూడెం మట్టి స్ఫూర్తి, కోదాడ అందించిన సామాజిక స్పృహతోనే ఈ సంకలనం రూపుదిద్దుకుందన్నారు. 2001లో ప్రపంచీకరణ ప్రభావంతో కులవృత్తులు ధ్వంసమై పల్లెలు చిద్రమవుతున్న కాలంలో 23 మంది బీసీ కవుల ఆత్మకథనాత్మక వ్యధలతో ఈ పుస్తకాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. 1995లోనే చారిత్రాత్మక దళిత సాహిత్య సదస్సుకు కోదాడ వేదికైందని గుర్తు చేశారు. ఈ నెల 20న జరిగే రజతోత్సవ సభకు రాష్ట్రవ్యాప్తంగా 300 మందికి పైగా బీసీ కవులు హాజరవుతారని వెల్లడించారు. ఈ సందర్భంగా పుస్తక సంపాదకులు కవి జూలూరు గౌరీశంకర్ ను త్రివేణి, వాగ్దేవి, రేస్ కళాశాలల చైర్మన్ బాణాల వసంత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామ నరసయ్య, హరి కిషన్, పొట్ట జగన్నాథం, షేక్ మీరా,డి.ఎన్. స్వామి, జి.ఎల్.ఎన్ రెడ్డి, జూలూరు వీరభద్రం, బాదేరాము,కొలిచలం శ్రీనివాస్, త్రివేణి డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు, కవులు, కళాకారులు పాల్గొన్నారు. విద్యార్థులు పాల్గొన్నారు..

## కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రీ ప్రైమరీ

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే సెప్టెంబర్ 16:** జిల్లాలోని భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రీ-ప్రైమరీ పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్య, మౌలిక వసతులను పరిశీలించారు.వేసవిసెలవుల్లోఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాహనాలు ఏర్పాటు చేసుకుని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యాసౌకర్యాలపైతల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థుల ప్రవేశాలను దాదాపు 50 శాతం పెంచడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.లిప్రయోగాత్మకవిద్యకుపాధాన్యం"పాఠశాలలోని సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ వసతులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.లివిద్యార్థుల లక్ష్యాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్"పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడుతూవారి చదువు, భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, ఇంజనీర్లు కావాలనే తమ ఆకాంక్షలను వెల్లడించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిం చాలని సూచించారు చిన్నారులకు ఆహ్లాదకర వాతావరణంలో విద్య"ప్రీ-ప్రైమరీ పాఠశాలలో చిన్నారులకు అందిస్తున్న అభ్యాసన పద్ధతులు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యఅందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ మరుగుదొడ్లను కూడా పరిశీలించారు.

**మొక్క నాటిన కలెక్టర్"**

పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పాఠశాలకు కిచెన్ షెడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు రుచికరంగా, నాణ్యంగా భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ లలిత, సర్పంచ్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ పై విమర్శలు చేస్తే సహించేది లేదు

**- నిరాధారమైన ఆరోపణలు సరికాదు - ఉత్తమ్ దంపతులు అభివృద్ధికి అంకితం**

**- ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యతీదర్శి యరగాని నాగన్న గౌడ్**

**సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 16. మీడియా టుడే :**
తెలంగాణ రాష్ట్ర ప్రజా సంక్షేమమే ధ్యేయంగా హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి లపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య అడ్డగోలుగా విమర్శలు చేస్తే సహించేది లేదని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, జెడ్ ఆర్ యు సి సి మాజీ మెంబర్ యరగాని నాగన్న గౌడ్ హెచ్చరించారు. బుధవారం ఆయన నివాసం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగన్న గౌడ్ మాట్లాడుతూ..ఈనెల 19వ తేది న కోదాడ లో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళా ను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలను నాగన్న గౌడ్ ఘాటుగా ఖండించారు. హుజూర్ నగర్, కోదాడ నియోజక వర్గాల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్న ఉత్తమ్ - పద్మావతి దంపతులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ప్రజలే తమ పిల్లలుగా భావిస్తూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకై వారు చేస్తున్న కృషిని ఓరవలేని బిఆర్ఎస్ నాయకులు విలువ లు లేని విమర్శలు, ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బంటు చుక్కయ్య,



బెల్లంకొండ గురవయ్య, చిట్యాల అమర్ నాథ్ రెడ్డి, మేళ్లచెర్వు ముక్కంటి, మద్దం నాగేందర్, గుంటుక కరుణాకర్ రెడ్డి, సలి కంటి జానయ్య, ఇంటి అచ్చమ్మ, చప్పిడి సావిత్రి, చౌడం శివ పార్వతి,కత్తుల రవీందర్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఈనెల 27న ప్రపంచపర్యాటకదినోత్సవాన్నిపురస్కరించుకుని**

# జిల్లాలో విద్యార్థులకువివిధ పోటీలు నిర్వహణ

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 16**
:ఈనెల 27న నిర్వహించనున్న ప్రపంచ పర్యాటకదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ పర్యాటక ప్రాధాన్యత, జిల్లా చారిత్రక, సాంస్కృతిక విశిష్టతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచనలతో అదనపు కలెక్టర్ జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. నోడల్ అధికారి ఆధ్వర్యంలో జిల్లా పర్యాటక అధికారి, డిపిఆర్వో, డీఈఓ, ఇంటర్మీడియట్, డిపిఓ, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, జిల్లా సైన్స్ అధికారి సభ్యులుగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఇప్పటికే ఈ నెల 15న మండల స్థాయి పోటీలు నిర్వహించగా, 22న జిల్లా స్థాయిపోటీలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వం, నాటిక, చిత్రలేఖనం తదితర అంశాల్లో పోటీలు ఉంటాయని చెప్పారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపిస్తామని తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించే పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆమె కోరారు. కార్యక్రమాలను నోడల్ అధికారి పర్యవేక్షణలో సంబంధిత కమిటీ సభ్యులు సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి రఘు, డిపిఆర్వో శ్రీనివాస్, డీఈఓ లలిత, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, డిపిఓ శ్రీలత, జిల్లా సైన్స్ అధికారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో భూమి ఆరోగ్యం రైతు సంక్షేమం

**మర్కూక్ సెప్టెంబర్ 16మీడియా టూ డే**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని చెబర్తి గ్రామంలో ఆత్మ సౌజన్యంతో ప్రకృతి వ్యవసాయం ఎల్‌నినో ప్రభావం డిజిటల్ క్రాప్ సర్వే ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ ములుగు ఎస్.అనిల్ కుమార్ హాజరై రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏడిఏ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు సాగు ఖర్చులు తగ్గి రైతులకు నాణ్యమైన దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రసాయన ఎరువులు పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ జీవ ఆధారిత పద్ధతులను అవలంబించాలని సూచించారు .ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం బీజామృతం ఘన జీవామృతం కషాయాలు తదితరాలను ఉపయోగించే విధానం వాటి ప్రయోజనాలను రైతులకు వివరించారు. రైతులు తమ పొలాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించి నేల సారాన్ని కాపాడుకోవాలని సూచించారు.అలాగే ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం లోటు అధిక ఉష్ణోగ్రతలు పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే పంటలకు ప్రత్యామ్నాయంగా కంది పెసర మినుము జొన్న, సజ్జ ఆముదం తదితర ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు .డిజిటల్ క్రాప్ సర్వే డీసీస్ ప్రాధాన్యతను కూడా రైతులకు వివరించారు. ప్రభుత్వం నియమించిన సర్వేయర్లకు రైతులు సహకరించి తమ పొలాల్లో సాగు చేస్తున్న పంట వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని



డిజిటల్ క్రాప్ సర్వేలో పంట వివరాలు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు.ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ తాండ కనకయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులు ముందుకు రావాలని వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకొని ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము గ్రామ సర్పంచ్ రాక్యం యాదగిరి వ్యవసాయ విస్తరణ అధికారులు విష్ణు,భానుశ్రీ, బ్లాక్ సాంకేతిక నిర్వాహకుడు దిలీప్ కుమార్,సహాయ సాంకేతిక నిర్వాహకురాలు క్రాంతి,వార్డు మెంబర్ లింగని కనకయ్య, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బూరి మల్లేష్ గౌడ్,మర్కుక్ మండల అధ్యక్షుడు గుర్రాల నరసింహులు,గ్రామ కార్యదర్శి రామకృష్ణారెడ్డి,గ్రామ విడిసి అధ్యక్షుడు బబ్బురి రాములు గౌడ్,రైతులు పోయిల మల్లేశం, కొంతం యాదగిరి,గ్యార బాలకృష్ణయ్య,తోట కిష్టయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో స్మార్ట్ కార్డుల పంపిణీ




**సైదాపూర్ ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 16**

గ్రామ ప్రజలకు అందుబాటులోకి సేవలు కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గొల్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బత్తుల మౌనిక, ఉప సర్పంచ్ దుస్స కుమార్ కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు స్మార్ట్ కార్డులను అందజేశారు.ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రుద్రారపు లలిత, హసీనా, అందే రజిత, మిట్టపెల్లి వెంకయ్య, ఊరా రాజేందర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. స్మార్ట్ కార్డుల పంపిణీ ద్వారా గ్రామ ప్రజలకు సంబంధిత సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని స్మార్ట్ కార్డులను స్వీకరించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## కార్మిక వర్గ పోరాటాలపై ప్రభుత్వ నిర్బంధం ఆపాలి

**అరెస్టులతో నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు.**

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు.**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 16):**

కార్మిక వర్గ పోరాటాలపై ప్రభుత్వం యొక్క నిర్బంధాలు అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో కార్మిక ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అక్రమ అరెస్టులు నిర్బంధాలు ఆపాలని ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అక్రమ అరెస్టులు ఉండవని సామరస్య పూర్వకంగా చర్చల ద్వారా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల తర్వాత వాటన్నిటిని గాలికి వదిలేసి సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలపై పోరాడుతుంటే జీర్ణించుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధరాత్రి అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో పోరాడే వారిని భయభ్రాంతుల గురి చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ధర్నా చౌక్ తీసేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కనీసం ధర్నా ప్రాంతానికి వెళ్లకుండా ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్లు పరిష్కరించాలని,ఆందోళన చేస్తుంటే ప్రభుత్వానికి ఎందుకు భయం పుడుతుందని ఆయన అన్నారు. సమస్యలు పరిష్కరించ లేనప్పుడు హామీలు ఎందుకు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అసమానతలు పెరిగిపోతున్నాయని అనేక సందర్భాల్లో ఉపన్యాసాలు ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి మరి తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యలుపరిష్కరించాలని ఆందోళన చేస్తుంటే కార్మికుల సమస్యలు మాత్రం గాలికి వదిలేసి ఒక్క ఉద్యోగుల ధర్నాతో మెట్టు దిగి చర్చలు జరిపిన రాష్ట్ర ప్రభుత్వం మరి కార్మిక వర్గంతో కార్మిక సంఘాల నాయకులతో ఎందుకు చర్చలు జరపర ని ఆయన సందర్భంగా ప్రశ్నించారు. ప్రభుత్వ మాత్రం అసమానతల పేరుతో కార్మిక ఉద్యమాలను అణచివేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై నిర్బంధాలు ఆపకపోతే గత కేసీఆర్ ప్రభుత్వానికి ఏ గతి పట్టిందో మీకు కూడా అదే గతి పడుతుందని ఆయన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి పొదిల రామయ్య జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, శంకర్ నాయక్, సహాయ కార్యదర్శి శివవర్మ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంపల్లి అశోక్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, ప్రధాన కార్యదర్శి కళావతి, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ వెంకటమ్మ అంజనమ్మ ఐకెపి వివో ఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు సునీత కార్యదర్శి వెంకటస్వామి గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు బాలస్వామి టౌన్ అమాలి యూనియన్ అధ్యక్షుడు రాధాకృష్ణ వెంకటస్వామి ఆశ యూనియన్ జిల్లా నాయకురాలు, శ్రీదేవి, లక్ష్మీ, చెన్నమ్మ, పార్వతి, బాలమని,సుకన్య, వెంకటేష్, చింతలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ పగిలి వృథాగా పోతున్న తాగునీరు

**గరిడేపల్లి : సెప్టెంబర్ 16: మీడియా టుడే:**



గరిడేపల్లిమండల కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి బజారులో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి పెద్దఎత్తున తాగునీరు వృథాగా ప్రవహిస్తోంది. గత కొన్ని రోజులుగా నీరు లీకేజీ అవుతుండటంతో రోడ్డు పక్కన ఉన్న సైడ్ కాలువల్లోకి నీరు చేరి వృథాగా పోతోంది. ఒకవైపు పలు వీధుల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు వేలాది లీటర్ల శుద్ధమైన నీరు కాలువల పాలవుతుండటంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.పైప్‌లైన్ పగిలిన ప్రాంతంలో నీరు ప్రవహించడమే కాకుండా, భవిష్యత్తులో రహదారి దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది. లీకేజీ కారణంగా తాగునీరు కలుషితమై రోగాల బారిన పడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత మిషన్ భగీరథ, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి, యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్‌కు మరమ్మతులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## మేక కి అత్యవసర సిజేరియన్ తో సజీవ కవలల జననం



**కోదాడ, సెప్టెంబర్ 16 (మీడియా టుడే)–:**

కోదాడ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి మేకను వారం రోజుల క్రితం మందలోని గొర్రెపోతు పొడవడంతో రైతు దానిని పట్టించుకోలేదు. నిన్నటి నుండి మేక మేత మేయకుండా నొప్పులు రావడం పిల్లలు బైటకు రాకపోవడంతో వైద్యంకోసం కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలకు తరలించారు. మేకను పరిశీలించిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర గర్భాశయం తెరుచుకోకపోవడంతో జ్వరంతో బాధపడుతూ సెలవులో ఉన్న అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య కు ఫోన్ ద్వారా విషయాన్ని వివరించారు. ఒకవైపు జ్వరం, ఆదివారాలు కూడా విధులకు వెళ్ళే అలవాటు కానీ నిలబడితే నీరసం , విధులకు వెళ్ళలేక సెలవులో ఉన్నాడు. కానీ అక్కడ ప్రాణాపాయ స్థితిలో నోరు లేని మూగ జీవి. కావాలంటే అదనంగా మరో మాత్ర వేసుకుంటాలే అనుకొని మరేం ఆలోచించకుండా వెంటనే ఆపరేషన్ కి సిద్ధం చేయమని చెప్పి జ్వరంలోనే పశువైద్యశాలకు హాజరై సిజేరియన్ నిర్వహించి , గొర్రెపోతు పొడవడంతో పొట్ట కు దెబ్బతగిలి గర్భాశయం పొట్ట కండరాలు అతుక్కొని ఇన్ఫెక్షన్ సోకి చీము పట్టగా, పాడైన భాగాల్ని తొలగించి గర్భాశయంలో ప్రాణం తో ఉన్న రెండు పోతు పిల్లలను డెలివరీ చేసి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. ఉపాధికోసం పెంచుకుంటున్న వేల రూపాయల విలువైన మేక ప్రాణాపాయం నుండి బైటపడేయడమే కాకుండా మరో నలభై వేల మాలయ్యే కవల పోతుపిల్లలను బతికించడం తో జ్వరంతో సెలవులో ఉన్నప్పటికీ మూగ జీవాల ప్రాణ రక్షణ కోసం వైద్యశాలకు వచ్చి అసిస్టెంట్ డైరెక్టర్ శస్త్ర చికిత్స నిర్వహించడంపై యజమాని సంతోషం వ్యక్తం చేశారు అదే సమయం లో కాలు విరిగిన కోడిని మరో యజమాని తీసుకురాగా నీరసంతో ఉన్నా ఒక స్టూల్ వేసుకొని కూర్చొని మరీ దానికి సైతం ఆపరేషన్ ద్వారా రాడ్ వేసి అతికించిన అసిస్టెంట్ డైరెక్టర్ ఈ శస్త్ర చికిత్సలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ, కాంపాటి చంద్రకళ పాల్గొన్నారు

## వినాయక చవితి వేడుకల్లో పిల్లుట్ల రఘు

**- ఆరు సంవత్సరాలుగా - వినాయక విగ్రహాల పంపిణీ..**

**- గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి- ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం..**

**- బిఆర్ఎస్ హుజూర్ నగర్ - నియోజకవర్గ నాయకుడు పిల్లుట్ల రఘు..**

**గరిడేపల్లి: సెప్టెంబర్16: మీడియా టుడే:**

వినాయక చవితిని పురస్కరించుకుని హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుడు పిల్లుట్ల రఘు గరిడేపల్లి మండలంలోని కాచవారిగూడెం కాల్వపల్లి రాయినిగూడెం కీతవారిగూడెం అప్పన్నపేట అబ్బిరెడ్డిగూడెం లక్ష్మీపురం సర్వారం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నాయకులు యువత ఉత్సవ కమిటీ సభ్యులు రఘుకు స్వాగతం పలికారు.ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలను అందజేసిన, మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను అందిస్తున్నామని, ఇప్పటివరకు నియోజకవర్గ పరిధిలో సుమారు 400 విగ్రహాలను అందించినట్లు తెలిపారు. పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక, అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక నాయకులు, యువత, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి అవసరాలకు స్పందించడమే తన లక్ష్యమన్నారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని ప్రజా సేవా కార్యక్ర ˇమాలు చేపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కృష్ణా నాయక్, వీరం రెడ్డి శంబిరెడ్డి, మన్నెం వేణు యాదవ్, సర్వారం మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి



మేళ్లచెరువు వెంకటరమణ, ఉప సర్పంచులు ఎర్రగొల్ల మదార్, నాగరాజు, అంజి, వీరస్వామి, ఆకుల గోపీచంద్, ఇంజమూరి గురవమ్మ, అశోక్, చిరంజీవి, గంగరాజు, అచ్చయ్య, రాంబాబు, స్థానిక నాయకులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ భూములపై గళమెత్తిన టీడీపీ

**నిషేధిత జాబితా నుంచి అర్హత ఉన్న భూములను తొలగించాలని డిమాండ్**

**మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ధర్నా.. కలెక్టర్‌కు వినతిపత్రం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (సెప్టెంబర్ 16):**

22ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తెలంగాణలోని అన్ని కలెక్టరేట్‌ల వద్ద ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు టీడీపీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్, మల్కాజిగిరి పార్లమెంటరీ అధ్యక్షుడు కందికంటి అశోక్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి సుంకర వెంకటేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

**భూమి ఉన్నా.. హక్కుల వినియోగానికి అడ్డంకులు:**

22ఏ నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో పలువురు భూ యజమానులు తమ ఆస్తులను వినియోగించుకోవడంలోఇబ్బందులు ఎదుర్కొం టున్నారని టీడీపీ నాయకులు తెలిపారు. భూమిని విక్రయించాలన్నా, కొనుగోలు చేయాలన్నా, రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నా సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. భూమిని ఆధారంగా చేసుకుని బ్యాంకు రుణాలు పొందడంలోనూ ఇబ్బందులు ఎదురవుతు న్నాయని తెలిపారు.కుటుంబ అవసరాల కోసం భూమిని విక్రయించాల్సి వచ్చినా నిషేధిత జాబితా కారణంగా లావాదేవీలు ముందుకు సాగక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వారసత్వంగా వచ్చిన భూముల విషయంలో రికార్డుల మార్పులు, హక్కుల బదలాయింపులకు కూడా ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఏళ్ల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

**రికార్డులు పరిశీలించి పరిష్కారం చూపాలి:**

కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములపై ప్రత్యేక సమీక్ష చేపట్టాలని టీడీపీ నాయకులు కోరారు. పాత రెవెన్యూ రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్‌లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, భూమి స్వభావానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రతి మండలంలో పెండింగ్ కేసులను గుర్తించి ప్రత్యేక విచారణ చేపట్టడంతో పాటు బాధిత భూ యజమానులకు సమస్య పరిష్కారంపై స్పష్టమైన సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. 22ఏ సమస్య పరిష్కారంలో జాప్యం కొనసాగితే భూముల వినియోగం, కుటుంబ ఆస్తుల బదలాయింపు వంటి అంశాల్లో ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని నాయకులు తెలిపారు. అర్హత ఉన్న భూములపై రికార్డులను పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడ్హక్ కమిటీ సభ్యులు కరణం గోపి, చంద్రశేఖర్, రామకృష్ణ, తెలుగు యువత జనరల్ సెక్రటరీ నరేష్ ముదిరాజు, జవహర్‌నగర్ అధ్యక్షుడు నామాల సురేష్, వెంకటరమణ, దమ్మాయిగూడ అధ్యక్షుడు కృష్ణారావు, నాగారం అధ్యక్షుడు కొండ జంగారెడ్డి, నాగరాజు, తండాలపల్లి శంకర్, కాప్రా సీనియర్ నాయకుడు రాములు యాదవ్, తెలుగు మహిళా నాయకురాలు ఆశాబిందు, ఉమాశంకర్ గౌడ్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ గ్రామంలో నాన్ కెడస్ట్రల్ భూముల రీ సర్వే ప్రక్రియను పరిశీలన

**రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



**భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే సెప్టెంబర్ 16:**

జిల్లాలోని టేకుమట్ల మండలం రామకిష్టాపూర్ గ్రామంలో కొనసాగుతున్న నాన్–కెడస్ట్రల్ భూముల రీసర్వే ప్రక్రియను రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీసర్వే పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో చేపడుతున్న సర్వే విధానం, భూ రికార్డులను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవు తున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రిస్తూ సర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు.రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే బృందాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. భూముల సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించి, రికార్డుల్లో ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రీసర్వే అనంతరం రూపొందించే డిజిటల్ భూ రికార్డులు పక్కాగా, పారదర్శకంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కుసుమ కుమారి, తహసీల్దార్ స్వరూపరాణి, రెవెన్యూ, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించాలి




రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 16

గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వైభవంగా నిర్వహించుకోవాలని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సిరిసిల్ల సబ్-డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు,పీస్ కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులతో సిరిసిల్ల పట్టణంలోని లహరి బ్రాంకేట్ హాల్‌లో సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ఆర్డీవో శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ..పోలీసుల సూచనలు, సలహాలను పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఉత్సవ నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.సిరిసిల్ల మానేరు తీరంలో ఏర్పాటు చేయనున్న నిమజ్జన ప్రదేశంతో పాటుగా మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన నిమార్జనం ప్రదేశాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆయా శాఖల సమనవ్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జనం రోజున మండపాల నుంచి నేరుగా నిర్దేశించిన నిమజ్జన ప్రదేశానికి వెళ్లి, నిర్ధేశించిన సమయానికి నిమార్జనం చేయాలన్నారు.గణేష్ మండపాల వద్ద నిమార్జనం సమయంలో డి. జే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని సిరిసిల్ల ఆర్డీవో శ్రీధర్ బాబు తెలిపారు వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అవసరమైన క్రేన్లు, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం వంటి అన్ని ఏర్పాట్లు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తెలిపారు.వినాయక మండపాలు, అలాగే నిమజ్జనం రోజున విగ్రహాలు తరలించే మార్గాల్లో విద్యుత్ తీగలను అవసరమైన మేరకు ఎత్తు పెంచి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మండపాల వద్ద తాత్కాలిక విద్యుత్ తీగలు కాకుండా నాణ్యమైన తీగలు ఏర్పటు చేసుకోవాలన్నారు. విద్యుత్ కి సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిమజ్జన ప్రదేశాల్లో 24 గంటలూ అంబులెన్సులు, అవసరమైన మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వైద్య అధికారులు తెలిపారు . ఈసమావేశంలో సిఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, ఫైర్ , వైద్య , విద్యుత్ శాఖ అధికారులు, ఎస్.ఐ లు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో మహా అన్నప్రసాదాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చిలుకూరు:- సెప్టెంబర్ 16 ( మీడియా టుడే )



మండలంలోని రామాపురంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీత వెంకన్న ఇంటి వద్ద గల వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని పి సిసి డెలిగేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం మహా పుణ్యకార్యం అని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా కీతా వెంకన్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేసి అన్నదానం నిర్వహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేమూరి సతీష్, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, ఎస్ఐ మోహన్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భాస్కర విజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నలబోతు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు, షేక్ హస్నా,గన్నా అశోక్, సుంకర మల్లికార్జున్, మీసాల లింగయ్య, తిపిరిశెట్టి శ్రీనయ్య, పాయిలి వెంకటనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ రహీం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ షరీఫ్, దిబిరి శెట్టి గోపి వివిధ పార్టీల నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

నిర్మల్, సెప్టెంబర్ 16 (మీడియా టుడే)



సెప్టెంబర్ 17 న జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులు, సిబ్బందితో కలిసి కార్యక్రమంలో పాల్గొంటారు.

# కార్మికుల కుటుంబాలకు అండగా - ఈ శ్రమ్ ఇన్సూరెన్స్

**- ఘనంగా 69 వ కార్మిక విద్యా దినోత్సవం.**

**తెలంగాణ రీజినల్ డైరెక్టర్ ఎమ్మార్ దేశ్ పాండే**

సూర్యాపేట / హుజూర్ నగర్,
సెప్టెంబర్ 16. మీడియా టుడే

వివిధ రంగాలలో పనిచేస్తున టువంటి సంఘటిత అసంఘటిత కార్మిక కుటుంబాలకు అండగా ఈ శ్రమ్ ఇన్సూరెన్స్ నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర రీజనల్ డైరెక్టర్ ఎమ్.ఆర్ దేశ్ పాండే అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవన్లో జాతీయ కార్మిక విద్యా దినోత్సవశీ సందర్భంగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ- శ్రమ్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఎమ్. ఆర్ దేశ్ పాండే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 100 మంది అసంఘటిత కార్మికులకు ఈ - శ్రమ్ కార్డు లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేషనల్ వర్కర్స్ ఎడ్యుకేషన్ డే ను ప్రతి కార్మికుడు పండుగల జరుపుకోవాలని, కార్మికుల హక్కుల చట్టాలను రక్షించుకోవడానికి అవగాహన కల్పించడశీ కోసం 1958వ సంవత్సరశీ సెప్టెంబర్ 16 న కార్మిక విద్యా సంస్థ ఇండోర్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఆ తర్వాత 1959లో హైదరాబాద్ లో ప్రారంభం జరిగిందన్నారు. 50 రీజనల్ డైరెక్టరేట్స్ తో కార్మికులకు వివిధ రంగాలపై శిక్షణ లు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి దినం అభివృద్ధి చెందుతున్న కాలంతో పాటుగా కార్మికులకు వారి హక్కులు, చట్టాలు గురించి కార్మిక విద్యాసంస్థల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. తమ సంస్థ ద్వారా భారత కార్మిక రంగశీ



అభ్యున్నతకై ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు. 1991 లో వచ్చిన నూతన ఆర్థిక విధానాలతో కార్మిక రంగం లో అనేక మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు వివిధ రంగాలలో పనిచేసే కార్మికులందరూ కూడా ఈ - శ్రమ్ ఇన్సూరెన్స్ కార్డు చేయించుకోవాలని, ఈ- శ్రమ్ కార్డు ఉంటేనే మిగతా ఇన్సూరెన్స్‌లు కూడా అలవోకగా కార్మిక కుటుంబాలకు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎడ్యుకేషన్ ఆఫీసర్ డా. మహేశ్వర్ బాబు,సీనియర్ ఆఫీసర్ లు సంశీర్, అభిలాష్, నరసింహా, సర్పంచ్ రాధా నాగరాజు, కౌన్సిలర్ సుష్మ మురళి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బంటు చుక్కయ్య, నియోజకవర్గం అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి, మండల అధ్యక్షులు మేళ్లచెర్వు ముక్కంటి, పట్టణ అధ్యక్షులు మద్దం నాగేందర్, సలికంటి జానయ్య, గుంటుక కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కత్తుల రవీంద్ర, శ్రామిక మిత్రాలు సాయికుమార్, నాగేశ్వరరావు, అజయ్ కుమార్, ఇంటి అచ్చమ్మ, సప్పిడి సావిత్రి, చౌడం శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సుల పంపిణీ



చిలుకూరు:-సెప్టెంబర్ 16 (మీడియా టుడే )

ఆచార్యులగూడెం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ స్పోర్ట్స్ డ్రస్సులను దాత మల్ల ప్రగడ రామారావు మిత్రులు, వైజాగ్ వాస్తవ్యులు అందజేశారు.ఈ స్పోర్ట్స్ డ్రస్సులను ఆచార్యుల గూడెం గ్రామ మహాదాత మైలారిశెట్టి చిన్న యలమందయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు స్పోర్ట్స్ డ్రస్సులను అందించిన దాతలకు పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు అందించిన స్పోర్ట్స్ డ్రెస్‌లను సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర చారిత్రాత్మకం

**ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**



మోతే సెప్టెంబర్ 16 (మీడియా టుడే-:)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన మహత్తర ప్రజా పోరాటం అని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నపోరు వనితల స్ఫూర్తి యాత్ర మోతే మండలానికి కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ప్రారంభమైన పోరాటం అనంతరం విస్తృత ప్రజా ఉద్యమంగా మారిందన్నారు. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా 'దున్నేవాడికే భూమి' అనే నినాదంతో మహత్తరమైన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందని తెలిపారు.ఈ పోరాటంలో వేలాది మంది ప్రజలు ప్రాణత్యాగం చేశారని, అనేక గ్రామాలను వెట్టిచాకిరీ నుంచి విముక్తి చేశారని, పోరాట ఫలితంగా లక్షలాది ఎకరాల భూమి పేదలకు పంపిణీ జరిగిందని పేర్కొన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అత్యంత కీలకమైనదని మల్లు లక్ష్మి అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా ధైర్యసాహసాలతో ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేశారని తెలిపారు. కుటుంబ సభ్యులు, భర్తలు, అన్నదమ్ములు ఉద్యమంలోకి వెళ్లిన సమయంలో కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే మహిళలు ఉద్యమానికి అండగా నిలిచారని గుర్తుచేశారు. మహిళలు దళాల్లో సభ్యులుగా, కొరియర్లుగా, దళ కమాండర్లుగా పనిచేస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని అన్నారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని ఆమె అన్నారు. సాధారణ మహిళగా ప్రారంభమైన ఐలమ్మ పోరాటం తెలంగాణ రైతాంగ ఉద్యమానికి గొప్ప ఊపునిచ్చిందన్నారు. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వీర వనితలతో పాటు వేలాది మంది మహిళలు తమ శ్రమను, ధైర్యాన్ని, త్యాగాన్ని ఉద్యమానికి అందించారని చెప్పారు.వీర వనితల పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించడంతో పాటు, వారి త్యాగాలను స్మరించుకోవడమే వీర వనితల స్ఫూర్తి యాత్ర ప్రధాన ఉద్దేశమని అన్నారు. మహిళల త్యాగాలను, పోరాట వారసత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, నేటి తరంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాట స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. అంతకుముందు మండల కేంద్రానికి విచ్చేసిన వీర వనితల స్ఫూర్తి యాత్ర బృందానికి పూలమాలవేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఇండ్ల మల్సూర్ స్మారక స్తూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి, ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవీటి సరళ, కే ఎన్ ఆశలత, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, మేకన బోయిన సైదమ్మ, సిఐటియు జిల్లా నాయకురాలు చెరుకు ఏకలక్ష్మి, ఐద్వా మండల నాయకురాలు అండం వెంకటమ్మ, చర్లపల్లి యాదమ్మ, షేక్ జహీనాభి, తురుక నాగమ్మ, షేక్ కత్తి జాబి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు జంపాల స్వరాజ్యం, ప్రజాసంఘాలనాయకులుబెల్లంకొండ సత్యనారాయణ, షేక్ సైదా, కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, దోసపాటి శ్రీను, కక్కిరేణి సత్యనారాయణ, వేల్పుల వెంకన్న, చర్లపల్లి మల్లయ్య, నాగం మల్లయ్య, బూడిద లింగయ్య, బానోతు లచ్చిరాం, వెలుగు మధు, సోమ గాని మల్లయ్య, ఎర్రబోయిన మల్సూర్, బానోతు రమేష్, బానోతు లచ్చిరాం నాయక్, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికారులు



హాలియా టౌన్,నల్లగొండ జిల్లా, మీడియా టుడే నల్లగొండ బ్యూరో

పురపాలక సంఘం హాలియా గౌరవ నల్గొండ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లలో భాగంగా అనుముల మండల పరిధిలోని 14వ మైలు చెక్‌పోస్ట్ వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు, మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి గారు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో పూర్ణచందర్ గారు,ఎంపీడీవో మజీద్ గారు,సీఐ రాఘవరావు గారు,ఎస్సై సాయి ప్రశాంత్ గారు తదితర అధికారులు పాల్గొన్నారు.గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా,ప్రజలు మరియు భక్తులు ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నిమజ్జన ప్రాంతంలో అవసరమైన భద్రతా,పారిశుద్ధ్య,మౌలిక వసతుల ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టేలా అధికారులు పర్యవేక్షించారు.

# జిల్లాలో డిగ్రీ బిఎస్సి బీకాం 2022-2026 పూర్తయిన నిరుద్యోగ విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో మరెన్నో అవకాశాలు

**కేంద్ర నిర్వాహకులు నగేష్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే సెప్టెంబర్ 16:

భూపాలపల్లి జిల్లాలోని డిగ్రీ, బిఎస్సి, బీకాం 2022 నుండి 2026 మధ్యలో పూర్తి చేసుకున్న నిరుద్యోగ విద్యార్థులకు టాస్క్ (గూరూఖ) ఆధ్వర్యంలో బ్యాంకింగ్, ఫైనాన్స్ ఇన్సూరెన్స్ రంగాలలో ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ అవకాశాలు కల్పించబడునని కేంద్ర నిర్వాహకులు నగేష్ తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 21 తేదీలోగా కేంద్రంలో సంప్రదించి తమ దరఖాస్తులు సమర్పించగలరని తెలిపారు. మరిన్ని వివరములకు 8074031962 నంబర్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## కళాశాల విద్యార్థులకు బూట్లు బ్యాగులు పంపిణీ



**మేడిపల్లి–మీడియా టుడే–సెప్టెంబర్ 16:**
మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల ప్రకారం జిల్లా నోడల్ ఆఫీసర్ రమేష్ బాబు, ప్రిన్సిపల్ కొంక వేణు బుధవారం విద్యార్థులకు ఉచితంగా బూట్లు బ్యాగులు పంపిణీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ఇటువంటి సదుపాయాలు కల్పించడం ద్వారా చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని, ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు గుర్రాల సాయికృష్ణ, రాంబాబు, రాజశేఖర్, అరుణ్, అనీష్, రాజు, విశ్వప్రసాద్, నాగేశ్వరి, జ్ఞానేశ్వర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ వేడుకలు



**సారంగాపూర్–మీడియా టుడే–సెప్టెంబర్ 16:**
సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి వేడుకలు బుధవారం సిడిపిఓ వాణిశ్రీ అధ్యక్షతన సూపర్ వైజర్లు శైలజ, లతల ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో వహీయోద్దీన్, ఎంపీడీవో నీరజ, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పౌష్టికాహారానికి సంబంధించిన పోషణ విలువలు కలగిన వంటల ప్రదర్శన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 నెలల నుంచి 3సంవత్సరాల పిల్లలకు ఇచ్చేటటువంటి బాలామృతం ప్రతి పిల్లవాని యొక్క ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది కాబట్టి ఆరు నెలలు నిండిన ప్రతి పిల్లవానికి బాలమృతంని ప్రతిరోజు తప్పనిసరిగా తినిపించాలని, అంగన్వాడి సెంటర్లు అందించేటటువంటి సేవలు ప్రతి గర్భిణీలు, బాలింతలు , 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తదానంతరం 6నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. జాతీయ పోషణ అభియాన్ లో భాగంగా అందరిచే పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, సఖి సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, గ్రామస్తులు, మహిళలు, తల్లులు, పిల్లలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



**రాయికల్–మీడియా టుడే–సెప్టెంబర్ 16:**
రాయికల్ పట్టణంలో జరుగబోయే వినాయక నిమజ్జన ఏర్పాట్లను బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. వాగులో విగ్రహాల నిమజ్జనానికి తగినన్ని నీళ్లు లేని దృష్ట్యా ప్రత్యమ్నాయ ఏర్పాట్లు, విద్యుత్ దీపాలు, రోడ్డు వంటి వాటి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్, మనోహర్ గౌడ్, ఎస్సై సుధీర్ రావు, కౌన్సిలర్ కల్లెడ చిన్న ధర్మపురి, ఏలిగేటి అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన ఉద్యమకారులకు తగిన గుర్తింపు లభించాలి

**ఉద్యమకారుల ఫోరం అనంతగిరి మండల కన్వీనర్ గా బచ్చు రాజ్యం**

**ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు**

**జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్**



**కోదాడ సెప్టెంబర్ 16 (మీడియా టుడే–:)**
స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులను గుర్తించేందుకు పోలీస్ రికార్డులు అందించేలా చొరవ చూపుతున్న రాష్ట్ర డిజిపి సీవీ ఆనంద్‌కు, గుర్తింపు కమిటీ సభ్యులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కోదాడలో బుధవారం జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారుల వివరాల సేకరణకు ప్రభుత్వం కమిటీ వేయడం శుభపరిణామమన్నారు. ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాలను గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను కొనియాడారు. ఇదే సమావేశంలో అనంతగిరి మండల ఉద్యమకారుల ఫోరం మహిళా కన్వీనర్‌గా బచ్చు రాజ్యంను ఎన్నుకుని నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఏనుగుల ఏల్లేశ్వరరావు, అనంతగిరి మండల అధ్యక్షులు ధరావత్ సైదులు ఉద్యమకారులు, నాయకులు పాల్గొన్నారు...

# మహేశ్వరం దర్గాలో ఉర్సు-ఎ-షరీఫ్ గ్రంధోత్సవం ఘనంగా

**ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన జామా మసీదు ఇమామ్ సయ్యద్ అహ్మద్ అలీ**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) , సెప్టెంబర్ 16:**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని ప్రసిద్ధ హజ్రత్ సయ్యదినా కమల్ షావలి రహమతుల్లా అలై దర్గాలో ఉర్సు-ఎ-షరీఫ్ గ్రంధోత్సవ కార్యక్రమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు, దువా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహేశ్వరం జామా మసీదు ఇమామ్ సయ్యద్ అహ్మద్ అలీ ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గాకు గ్రంథం, గిలాఫ్, చాదర్, పుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో జీవించాలని, గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రత్యేకంగాదువాచేశారు. ఉర్సు-ఎ-షరీఫ్ సందర్భంగా దర్గా పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత సామరస్యం, సోదరభావం, శాంతి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు నిర్వహించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా దర్గా సేవకుడు మొహమ్మద్ సలీం ఖాన్, మహేశ్వరం మాజీ సర్పంచ్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షుడు, వక్ఫ్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఫరీద్, ఉపాధ్యక్షుడు, గ్రామపంచాయతీ 5వ వార్డు సభ్యుడు షేక్ ఆజామ్, మాజీ ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు షేక్ అహ్మద్, మహమ్మద్ అబ్బాస్, మొహమ్మద్ ముస్తాక్ ఖాద్రి, మొహమ్మద్ అష్ఫాక్ ఖాదరి, సయ్యద్ ఫరీద్ ఖాద్రి, మహమ్మద్ అబ్దుల్లా, మహమ్మద్ సోహెల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉర్సు-ఎ-షరీఫ్ గ్రంధోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన దర్గా నిర్వాహకులు, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ములుగు జిల్లా కబడ్డీ జట్టు ఎంపికకు సన్నాహాలు

**18న మల్లంపల్లిలో జిల్లా స్థాయి సెలక్షన్స్**

**జూనియర్, సబ్‌జూనియర్ విభాగాల్లో బాలబాలికలకు అవకాశం**



**జేడీ మల్లంపల్లి, సెప్టెంబర్ 16:( మీడియా టుడే)**
రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ములుగు జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియకు సన్నాహాలు పూర్తయ్యాయి. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18న ఉదయం 10 గంటలకు మల్లంపల్లిలోని వివేకానంద స్కూల్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. జూనియర్, సబ్‌జూనియర్ విభాగాల్లో బాలబాలికలకు ఎంపికలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జూనియర్ బాలురకు 75 కిలోలు, బాలికలకు 65 కిలోలు, సబ్‌జూనియర్ బాలురకు 60 కిలోలు, బాలికలకు 55 కిలోల బరువు పరిమితి ఉంటుందని తెలిపారు. జూనియర్ కేటగిరీ క్రీడాకారులు 05-11-2006 తర్వాత, సబ్‌జూనియర్ క్రీడాకారులు 13-12-2010 తర్వాత జన్మించి ఉండాలని నిర్వాహకులు తెలిపారు. అర్హత కలిగిన క్రీడాకారులు ఆధార్ కార్డు లేదా పదో తరగతి మెమోతో సెలక్షన్స్‌కు హాజరు కావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ములుగు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంటుందని నిర్వాహకులు బత్తిని సురేష్, గంట శ్రీను తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9177450317, 9492439569 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

**ఈనెల 27న యాదగిరిగుట్టలో తెలంగాణ ఉద్యమకారుల**

# ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 16**
ఈ నెల 27 తేదీన యాదగిరి గుట్ట లో జరిగే తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం 9 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ను విజయ వంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా కొలను శ్రీనివాస రెడ్డి నియామకం. ఈ రోజు భువనగిరి ఎస్.వి. హోటల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య రాష్ట్ర కార్యదర్శి చంద్ర భాను నాయక్ ల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు డా. చీమ శ్రీనివాస్ హాజరైనారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండు దయానంద్ జగన్ యాదవ్, శ్యామల ముదిరాజ్ హాజరైనారు. జిల్లా నాయకులు బట్టు రామచంద్రయ్య, శ్రీనివాస్ గౌడ్, సాయిలు. శంకర్ రెడ్డి, పాండు, సాయిరెడ్డి, నరసింహ, సుదర్శన్, స్వామిలుఈ ఈ సమావేశంలో ఈ నెల 27 న యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణం లో 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు భువనగిరి జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉద్యమ కారులు హాజరు కావాలని పిలుపు నిచ్చారు. భువనగిరి జిల్లా అధ్యక్షులు గా కొలను శ్రీనివాస రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డా. చీమ శ్రీనివాస్ కొలను శ్రీనివాస రెడ్డి లు మాట్లాడుతూ జిట్టా బాలకృష్ణారెడ్డి ఆశయ సాధన కోసం పని చెయ్యాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు ను ప్రారంభించాలి విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కారుల ఆత్మ గౌరవం సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పని చేస్తుంది అని ఈ సందర్భంగా తెలియ చేశారు.

## ప్రముఖ విశ్రాంత ఉపాధ్యాయురాలు నూకల జానకి కన్నుమూత




**సూర్యాపేట / హుజూర్ నగర్. సెప్టెంబర్ 16. మీడియా టుడే :**
ప్రముఖ విశ్రాంత ఉపాధ్యాయురాలు సామాజిక సేవకురాలు నూకల జానకి మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. విద్యా బోధనను కేవలం వృత్తిగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించిన జానకి.. ఎందరో విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకంగా నిలిచారు. విద్యతో పాటు మానవీయ విలువలను పెంపొందిం చడంలో సామాజిక సేవలో ఆమె చేసిన కృషి చిరస్మరణీయం. ఆమె మృతి విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, స్థానిక సమాజానికి తీరని లోటని పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు..

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముస్తాబవుతున్న నూతన కలెక్టరేట్ వేడుకల నిర్వహణకు ముమ్మరంగా ఏర్పాట్లు



**ములుగు జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్16(మీడియా టుడే)**
సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు,నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.



**దేవరకొండ టౌన్, నల్గొండ జిల్లా, మీడియా టుడే నల్లగొండ బ్యూరో**
దేవరకొండ పట్టణంలో, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, న్యాయవాది,గాజుల ఆంజనేయులు గారి సోదరుడు గాజుల రాజేష్ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు,సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి గారు. నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు. వీరితోపాటు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్,నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు,నోముల భగత్,మాజీ ట్రైకార్ చైర్మెన్ రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా సెంట్రల్ లైటింగ్ విద్యుత్ స్తంభం

**పట్టించుకోని మునిసిపల్ సిబ్బంది.**



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 16):**
అచ్చంపేట పట్టణంలోని ప్రధాన రహదారి గుండా ఉన్న సెంట్రల్ లైటింగ్ స్థంభం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సెంట్రల్ లైటింగ్ విద్యుత్ స్తంభం మధ్యలో విరిగి వంకరగా ప్రమాద భరితంగా మారింది ప్రధాన రహదారి కూడా నిరంతరం వాహనాలు రాకపోకలు ఉంటాయి. స్థానికంగా చిరు వ్యాపారులు, వ్యాపార దుకాణాలు ఉన్నాయి. విద్యుత్ స్తంభం పడిపోక ముందే అధికారులు పట్టించుకుని సెంట్రల్ లైటింగ్ విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని స్థానిక పట్టణ వాసులు ప్రజలు కోరుతున్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103